

# పెద్దగట్టు జాతరకు సర్వం సిద్ధం


సూర్యాపేట జిల్లా కలెక్టర్ నందలాల్ పవార్


16వ పేజీలో...

నల్లగొండ ప్రభాత వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 15, ఫిబ్రవరి 2025 16 పేజీలు






# ఊపందుకున్న.. ప్రచారం

## ఎమ్మెల్సీ బరిలో 19 మంది అభ్యర్థులు

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి హామీలు ఇస్తున్న అభ్యర్థులు



2 లో..

ఈనెల 27న పోలింగ్ జరగనుంది. ఈ మేరకు ఎమ్మెల్సీ ఉపాధ్యాయ నియోజకవర్గ పరిధిలో 200 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈనెల 25వ తేదీ సాయంత్రం వరకే ప్రచారానికి అవకాశం ఉంది. కేవలం పది రోజులు మాత్రమే ప్రచారానికి సమయం ఉండడంతో ప్రధాన సంఘాల అభ్యర్థులు తోపాటు ఇతర అభ్యర్థులు 12 జిల్లాలను చుట్టి

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నామినేషన్ల ఉపసంహారణ ముగియడంతో అభ్యర్థుల ప్రచారం ఊపందుకుంది. సభలు, సమావేశాలు నిర్వహిస్తూ ఉపాధ్యాయులకు హామీలు ఇస్తున్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్తున్నారు. వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు 23 మంది నామినేషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఒక నామినేషన్ తిరస్కరణకు గురికాగా ముగ్గురు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో 19 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. పోటీ చేసే అభ్యర్థులు ఖరారు కావడంతో ఇక ప్రచారం ముమ్మరంగా సాగుతుంది. అలుగుబెల్లి నర్సిరెడ్డి, పులి సర్వోత్తమ్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి పింగళి, పూల రవీందర్, గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, సుందర్ రాజు, డాక్టర్ కొలిపాక వెంకటస్వామి, లింగిడి వెంకటేశ్వర్లు, అర్వ స్వాతి, కంటే సాయన్న, పన్నాల గోపాల్ రెడ్డి, ఏల చంద్రమోహన్, చాలిక చంద్రశేఖర్, జంకిటి కైలాసం, జి శంకర్, తలకోల పురుషోత్తం రెడ్డి, తాటికొండ వెంకటరాజయ్య, దామెర బాబురావు, బంక రాజు అభ్యర్థులు ఎమ్మెల్సీ పోటీలో నిలిచారు. తమదైన శైలిలో ప్రచారం సాగిస్తున్నారు.

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)




## సహకార సంఘాల పదవీకాలాన్ని పొడిగిస్తూ

# ఉత్తర్వులు జారీ

### ఉత్కంఠతకు తెరదించిన ప్రభుత్వం

భువనగిరి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :

ఎంత ఉత్కంఠంగా ఎదురుచూస్తున్న సహకార సంఘాల పాలకవర్గాల సభ్యుల పదవీ కాలాన్ని మరో ఆరు నెలల పాటు పొడిగిస్తూ ప్రభుత్వం ఎట్టకేలకు ఉత్తర్వులను జారీ చేసింది. శుక్రవారం సాయంత్రం తో 2020 ఫిబ్రవరి 15న ఎన్నికైన పాలకవర్గ సభ్యుల పదవీకాలం ముగిసింది. పదవి కాలం ముగియడంతో డిసిసిబి చైర్మన్లు తమ పదవి కాలాన్ని మరో ఆరు

2వ పేజీలో..



నెలల పాటు పొడిగించాలని చేసిన విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని డిసిసిబి



# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలి

ఎంపీడీవోలను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

2 లో..

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి 14

శుక్రవారం ఉదయాదీత్య భవన్ లో ఎంపీడీవోలతో నమూనా ఇందిరమ్మ గృహాల నిర్మాణం, గ్రామాల వారీగా అర్హులైన లబ్ధిదారుల జాబితా తయారు తదిత అంశాలపై సమీక్షించారు. ఈనెల 20 నాటికి అన్ని గ్రామాలకు సంబంధించి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని ఆమె చెప్పారు. అలాగే ముఖ్యమైన పట్టణాలు, మండల కేంద్రాలలో ఇందిరమ్మ ఇండ్లపై ప్రజలకు అవగాహన



## అక్కంపల్లి తాగునీటి రిజర్వాయర్‌లో..

# కోళ్ల కళేబరాలు



2 లో..

భయాందోళనలకు గురైన ప్రజలు

అప్రమత్తమైన జిల్లా అధికార యంత్రాంగం

రిజర్వాయర్ ను సందర్శించి విచారణ చేపట్టిన దేవరకొండ ఆర్డీఓ

# ఊపందుకున్న ప్రచారం

(మొదటి పేజీ తరువాయి..)

వస్తున్నారు. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరిస్తాం ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థులు అభ్యర్థిస్తున్నారు. అధికారులు పోలింగ్ నిర్వహణ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించే పనిలో నిమగ్నమయ్యారు. సిద్దిపేట, జనగామ, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, ఖమ్మం, భువనగిరి, సూర్యాపేట, నల్లగొండ జిల్లాలోని ఉపాధ్యాయులు ఈనెల 27న జరిగే పోలింగ్లో ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. 12 జిల్లాల్లో 24,905 మంది ఓటర్లు నమోదయ్యారు. నామినేషన్లు వేసేవరకు ఓటు నమోదుకు అవకాశం ఇవ్వడంతో మరో 892 మంది కొత్త ఓటర్లు నమోదు అయ్యారు. దీంతో మొత్తం ఓటర్ల సంఖ్య 25,797 కు పెరిగింది. పురుషులు 15,483 మంది, మహిళలు 10,314 మంది ఓటర్లుగా నమోదయ్యారు. నల్గొండ జిల్లాలో పురుషులు 28 17, మహిళలు 1866, సూర్యాపేట జిల్లాలో పురుషులు 1702, మహిళలు 962, భువనగిరి జిల్లాలో పురుషులు 638, మహిళలు 346, ఖమ్మం జిల్లాలో పురుషులు 2372, మహిళలు 1717, భద్రాద్రి జిల్లాలో పురుషులు 1068, మహిళలు 954, ములుగు జిల్లాలో పురుషులు 405, మహిళలు 223, భూపాలపల్లి జిల్లాలో పురుషులు 215,మహిళలు 114, మహబూబాబాద్ జిల్లాలో పురుషులు 11 12, మహిళలు 551, వరంగల్ జిల్లాలో పురుషులు 1474, మహిళలు 878, హనుమకొండ జిల్లాలో పురుషులు 29 43, మహిళలు 2272, జనగామ జిల్లాలో పురుషులు 614 మహిళలు 388, సిద్దిపేట జిల్లాలో పురుషులు 123 మహిళలు 43 మంది ఓటర్లుగా నమోదయ్యారు. నామినేషన్లు వేసే నాటికి వీరంతా ఓటర్లుగా నమోదు కావడం జరిగిందని అధికారులు పేర్కొన్నారు.

12 జిల్లాలు చుట్టుముట్టాలంటే ఎంతో సమయం అవసరం ఉండడంతో అభ్యర్థులు క్షణం తీరిక లేకుండా ప్రచారంలో నిమగ్నమయ్యారు. గెలిపిస్తే ఉపాధ్యాయ సమస్యలన్నీ పరిష్కరించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని హామీ ఇస్తున్నారు. అవకాశం ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార హీట్ పెరిగింది.

# సహకార సంఘాల పదవీ కాలాన్ని పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ


(మొదటి పేజీ తరువాయి..)

పదవి కాలాన్ని మరో ఆరు నెలల పాటు పొడిగించడంతో దాని పరిధిలోని 107 సహకార సంఘాల పాలకవర్గ సభ్యులు యధావిధిగా పదవిలో కొనసాగనున్నారు ..యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో 21 సహకార సంఘాలు, నల్గొండ జిల్లా పరిధిలో 42 సహకార సంఘాలు, సూర్యాపేట జిల్లాలో 44 సహకార సంఘాల పాలకవర్గాలు యధావిధిగా విధులు నిర్వహించనున్నారు. ఎంతో ఉత్కంఠత నడుమ తమ పదవి కాలం పొడిగించాలన్న విజ్ఞప్తిని ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుదా, లేదానన్న ఉత్కంఠతకు తెర దించుతూ ప్రభుత్వం మరో ఆరు మాసాల పాటు పదవీకాలం పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# సంజీవయ్య సేవలు చిరస్మరణీయం : మాడ్గుల శ్రీనివాస్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

దేశ చరిత్రలోనే 39 ఏళ్ల చిన్న వయసులోనే దళిత ముఖ్యమంత్రిగా సేవలందించిన మహోన్నత వ్యక్తిత్వం గలదామోదరం సంజీవయ్య సేవలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని ఉమ్మడి నల్లగొండ జిల్లా షెడ్యూల్ కులాలసంక్షేమ సంఘం అధ్యక్షులు మాడ్గుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సామాజికవేత్త డాక్టర్ జాడి రాజు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ హైద్రాబాద్ నగర చుట్టు ప్రక్కల ప్రాంత ప్రజలకు కులమతబేధాలు లేకుండా పేదలకు ఇళ్లస్థలాల పంపిణీతో పాటు అరు లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేశారన్నారు. 1960 నుంచి 62 వరకు ముఖ్యమంత్రిగా పనిచేసిన




ఆయన సామాజికపెన్షన్లు, అవినీతి నిరోధకశాఖ (ఎసిబి) వ్యవస్థ, కాపులను బిసిజాబితాలోనే చేర్చడం తదితర సంస్కరణలను ప్రవేశపెట్టిన మహనీయుడన్నారు.కేంద్ర మంత్రిగా, కాంగ్రెస్ పార్టీ మొదటి దళిత జాతీయ అధ్యక్షుడిగా పనిచేసినప్పటికీ సొంత గూడు కూడా నిర్మించుకోలేని ఆయన నిజాయితీకి నిలువెత్తు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ నాయకులు ముండ్లగిరి కాంతయ్య, పెరుమాళ్ల ధనమ్మ, శోభ, మాజీ సర్పంచ్ దైద బిక్షం, సీనియర్ పాత్రికేయులు జంగా లక్ష్మణ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్కంపల్లి తాగునీటి రిజర్వాయర్ లో కోళ్ల కళేబరాలు

పెద్ద అడిశర్లపల్లి,14 ఫిబ్రవరి ప్రభాతవార్త





నల్లగొండ హైదరాబాద్ వంటి జంట నగరాలకు త్రాగునీరును సరఫరా చేసే అక్కంపల్లి రిజర్వాయర్ లో గురువారం నాడు గుర్తుతెలియని పౌల్ట్రీ వ్యాపారులు భారీ సంఖ్యలో చని పోయినటువంటి కోళ్ల కళేబరాలను రిజర్వాయర్లలో పడి వేయడంతో ప్రజలు భయాందోళనలకు గురి అయిన సంఘటన నల్లగొండ జిల్లా పెద్ద అడిశర్లపల్లి మండలంలో శుక్రవారం నాడు చోటుచేసుకుంది, వివరాలు ఇలా... స్థానికంగా ఉన్న మత్స్యకారులు అట్టి దృశ్యాలను వీడియో తీసి సోషల్ మాధ్యమాలలో పెట్టడంతో ఈ విషయం తెలుసుకున్న జిల్లా అధికారులు వెంటనే స్థానిక అధికార యంత్రంగాన్ని అప్రమత్తం చేయడంతో పాటు విచారణకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది, వెంటనే దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, ఇరిగేషన్, మిషన్ భగీరథ, పోలీస్ శాఖ సంయుక్త అధికారులతో కలిసి అక్కంపల్లి రిజర్వాయర్ ను సందర్శించి పరిశీలించడం తో పాటు రిజర్వాయర్ లో ఉన్న కోళ్ల కళేబరాలను సిబ్బందితో బయటకు తీసి వేయడం జరిగింది, మిగిలిన కళేబరాలను కూడా రిజర్వాయర్ చుట్టూ తిరిగి బయటికి తీసే ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు, రిజర్వాయర్ల వెనక జలాలలో సుమారుగా 80 కోళ్లకు పైగా లభ్యమైనట్లు ఆయన తెలిపారు, రిజర్వాయర్లలో కోళ్లను ఎవరు పడేసి ఉంటారు అనే కోణంలో విచారణ చేపడుతున్నామని ఆయన తెలిపారు, ఈ సంఘటనపై ప్రజలు ఎవ్వరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టత ఇచ్చారు, ఆయన వెంట ఇరిగేషన్ డి ఈ నాగయ్య, ఎంపీడీవో ఎల్.చంద్రమోలి, పశువైద్యాధికారి మహేందర్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ ధ్రువ కుమార్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు,



# అధిక యూరియా వినియోగిస్తే.. పంట దిగుబడిపై ప్రభావం

## -అందుబాటులో యూరియా...రైతులు అందోళన చెందాల్సిన అవసరం లేదు

## -జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్‌కుమార్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

జిల్లాలో చేపట్టిన వరి సాగుకు అవసరమైన యూరియా పిఏసిఎస్, ఎన్‌డిసిఎంఎస్‌లలో స్టాక్ ఉందని,రైతులు అందోళనకు గురికావాల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయాధికారి పి.శ్రవణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్‌లో ఎన్‌డిసిఎంఎస్, కేకేట్రేడర్స్ ఎరువుల షాపులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18 వరకు కొంత యూరియా స్టాక్‌తో పాటు ఇదే నెలలో రెండు ర్యాక్‌ల ద్వారా మరో 10 వేల మెట్రిక్ టన్నుల యూరియా రానున్నట్లు చెప్పారు. అధికారుల సూచనల మేరకు యూరియా వినియోగించాలని..పరిమితికి మించితే పంటలు దిగుబడిపై ప్రభావం చూపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ధీరావత్ సైదానాయక్, రైతులు శేఖర్‌రెడ్డి, హరిబాబు, శ్రీనివాస్‌రెడ్డిలున్నారు.

# వైటిపిఎస్‌లో బూడిద ప్లాంట్ వద్ద ప్రమాదం



## ఇద్దరికి గాయాలు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

యాదాద్రి థర్మల్ విద్యుత్ ప్లాంట్ (వైటిపిఎస్)లో రెండవ యూనిట్ బాయిలర్ వద్ద జరిగిన ప్రమాదంలో అరుగురు కార్మికులు..అక్కడ విధులు నిర్వహిస్తున్న ఇద్దరు ఉద్యోగులు గాయపడిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.వైటిపిఎస్‌లో ఇటీవల రెండవ యూనిట్‌లో విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించారు. కాగా బాయిలర్‌లో ఫ్లైయాష్(బూడిద) నిల్వ భారీగా పేరుకొని ఉండడంతో ఈఎస్పీ వైపుకు వెళ్లే పైపులైను స్తంభించింది. దీంతో బాయిలర్ పనితీరు నిలిచిపోయింది. అక్కడే ఉన్న కార్మికులు అధిక ఉష్ణ(వేడి) స్థితిలో ఉన్న ఫ్లైయాష్‌ను తొలగిస్తుండగా..అ యాష్ వారిపై పడడంతో ఈ ప్రమాదం జరిగినట్లు చెప్పారు.

దామరచర్ల మండలం తాళ్ల వీరప్పగూడెంకు చెందిన సైదా, వీర్లపాలెం గ్రామానికి చెందిన ఆర్. లింగానాయక్, అడవిదేవులపల్లికి చెందిన వై. వెంకటేశ్వర్లు, దుబ్బతండాకు చెందిన రూప్లానాయక్, హాతీరాం, పంజాబ్ రాష్ట్రానికి చెందిన వికాస్‌శాల్‌తో పాటు అక్కడే ఉన్న ఇరువురు ఉద్యోగులు గాయపడ్డారు.వీరంతా ప్లాంట్‌లో వివిధ కంపెనీలలో దినసరి కూలీలుగా పనిచేస్తున్నారు. వీరికి ప్రాథమిక చికిత్స నిర్వహించిన తదుపరి మెరుగైన వైద్యం అందించేందుకు హైద్రాబాద్ డిఆర్డీఓ అపోలో ఆసుపత్రికి తరలించారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)



కల్పించేందుకుగాను నమూనా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డిపిఒ వెంకయ్య, డిప్యూటీ సీఈవో శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు

# అక్కంపల్లి రిజర్వాయర్ కోళ్ల కల్లోలం సృష్టించిన వ్యక్తి అరెస్టు

**24 గంటల్లోనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్న గుడిపల్లి పోలీసులు**

**త్రాగునీటి జలాశయాల్లో వ్యర్థాలను పడేస్తే కఠిన చర్యలు తప్పవు**

**గుడిపల్లి ఎస్ఐ డి. నర్సింహులు**





**పెద్ద అడిశర్లపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాత వార్త:** అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లో వైరస్ సోకి చనిపోయిన కోళ్ల కళేబరాలను గుర్తు తెలియని వ్యక్తులు పడివేసి ప్రజలను భయ భ్రాంతులకు గురిచేసిన వ్యక్తిని గుడిపల్లి పోలీసులు 24 గంటల్లోనే అదుపులోకి తీసుకున్నారు, గుడిపల్లి ఎస్సై డి నరసింహులు తెలిపిన వివరాల ప్రకారం ... నల్లగొండ జిల్లా పెద్ద అడిశర్లపల్లి మండలంలోని అక్కంపల్లి బాలెన్సింగ్ రిజర్వాయర్ లోవైరస్ సోకి చనిపోయిన కోళ్లను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు గురువారం పడి వేశారు, నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, దేవరకొండ అడిషనల్ ఎస్పీ మోనిక అధికారుల ఆదేశాల మేరకు మండలంలో పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఇట్టి వైరస్ సోకి చనిపోయిన కోళ్ల యొక్క అవశేషాలను వేసిన గుర్తుతెలియని వ్యక్తుల గురించి పుట్టంగండి వద్దిపట్ల పడమటి తండా చింతల్ దండ లోగల నిర్మించిన కోళ్ల షెడ్లను పరిశీలించి, యాజమాన్యాలను విచారించి ఇట్టి చనిపోయిన కోళ్లను వేసిన వ్యక్తిని గుర్తించడం జరిగింది, పరమటి తండా కు చెందిన రమావత్ రాయమల్లు తండ్రి హనుము అని తెలిసింది,అతనికి 7,000 కోళ్లను పెంచే సామర్థం గల ఒక షెడ్ కలదు అందులో జనవరి 17వ తారీఖున 6250 కోడి పిల్లలను వేసుకోవడం జరిగింది,గత నాలుగు రోజుల నుంచి వైరల్ ఇన్ఫెక్షన్ కావడం వల్ల అధిక మొత్తంలో కోళ్లు చనిపోవడం జరిగినది చనిపోయిన కోళ్లను తీసుకొని వెళ్లి పుట్టంగండి రిజర్వాయర్ నుండి అక్కంపల్లి రిజర్వాయర్ కు వెళ్లే లింక్ కెనాల్ లో పడవేయడం జరిగింది, పుట్టంగండి, అక్కంపల్లి రిజర్వాయర్లు నల్లగొండ, హైదరాబాద్ వంటి జంట నగరాలకు త్రాగునీరు అందిస్తున్నా ప్రాజెక్టు లు అది తెలిసి కూడా సదరు వ్యక్తి త్రాగునీటి లో వైరస్ తో చని పోయిన కోళ్ల కళేబరాలను వేయడం వల్ల నీరు విషతుల్యం అవుతుందని తెలిసి కూడా అందులో వేసి మనుషులకు, పశుపక్షాదులకు అనారోగ్యాన్ని కలిగే విధంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు చేసి జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం దేవరకొండ కోర్టుకు పంపనైనది అని ఆయన తెలిపారు, ఉమ్మడి పీఏ పల్లి, గుడిపల్లి మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా మండలంలో తాగునీరు ప్రాజెక్టు లు అక్కంపల్లి, పుట్టంగండి రిజర్వాయర్లు నుంచి నిత్యం నల్లగొండ , హైదరాబాద్ ప్రజలకు తాగునీరు అందించడం జరుగుతుంది, ఇట్టి రిజర్వాయర్లు ఎలాంటి విషతుల్య అవ శేషాలు వ్యర్ధాలను గాని వేసి నీటిని కలుషితం చేయకుండా సహకరించాలని ఆయన కోరారు, త్రాగునీటి ప్రాజెక్టులో వ్యర్థాలను పడేసినట్లు తెలిసినట్లయితే సంబంధించిన వ్యక్తులపై చట్టపం`మైనటువంటి చర్యలు తీసుకోవడం జరుగు తుందని ఆయన తెలిపారు. భయాందోళనకు గురైనటువంటి విషయాలను ప్రజలు వెంటనే సామాజిక మాధ్యమాలలో ప్రచారం చేయకుండా పోలీస్ శాఖ వారికి, సంబంధించిన అధికారులకు సమాచారంతో సహకరించగలరని ఆయన కోరారు. ఆయన వెంట ఈ నాగయ్య, ఎంపీడీవో ఎల్ .చంద్రమోళి , పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# దేశ రక్షణలో పుల్వామా అమరజవాన్ల త్యాగం మరువలేనిది

**మునగాల జన వేదిక ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ**



మునగాల ఫిబ్రవరి 14 ప్రభాతవార్త దేశ రక్షణలో అమరులైన సైనికుల త్యాగం మరువలేనిదని, వారి సేవలు వెలకట్టలేనివని జన వేదిక కన్వీనర్ సిహెచ్ సీతారాం అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ప్రభుత్వ వైద్యశాల నుండి గణపవరం అండర్ పాస్ ప్లై ఓవర్ బ్రిడ్జి సెంటర్ వరకు మునగాల జన వేదిక ఆధ్వర్యంలో 100 అడుగుల జాతీయ పతాకాన్ని చేతబట్టి కొవ్వొత్తుల శాంతి ర్యాలీ నిర్వహించారు .అనంతరం ప్లైఓవర్ బ్రిడ్జి సెంటర్ నందు నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ 2019 ఫిబ్రవరి 14న జమ్ము కశ్మీర్‌లోని పుల్వామా ప్రాంతంలో సీఆర్పీఎఫ్ జవాన్లపై ఉగ్రవాదులు భీకర దాడికి తెగబడ్డారని. ఈ ఘటనలో 40మంది భారతజవానులు అమరులయ్యారని అన్నారు. వీర మరణం పొందిన అమర జవాన్ల సేవలను దేశ ప్రజలు ఎన్నటికీ మరువ లేని అన్నారు .వారి రక్తతర్పనాన్ని భారతజాతి ఎల్లప్పుడు గుర్తు పెట్టుకుంటుందని, ఉగ్రవాదులకు తగిన గుణపాఠం సమాధానం చెప్పే తీరు తుందని వారన్నారు,ఈ కార్యక్రమంలో విద్యార్థులు జన వేదిక సభ్యులు శర్మ, ఎల్లయ్య, సాయి, శివ, వినోద్, కిరణ్ ముస్తఫా, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంజియూ ఇంగ్లీష్ లాంగ్వేజ్ ట్రైనింగ్ సెంటర్ డైరెక్టర్ కె అరుణ ప్రియ

*నార్కట్‌పల్లి,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగం అధ్యాపకురాలు మరియు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కె అరుణ ప్రియ ను ఇంగ్లీష్ లాంగ్వేజ్ ట్రైనింగ్ సెంటర్ డైరెక్టర్ గా నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి ఉత్తర్వులు జారీ చేశారు.ఏడాది పాటు సేవలు అందించనున్న అరుణ ప్రియ ఆంగ్ల భాష లో నైపుణ్యాలు పెంపొందించేందుకు విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ చేపట్టనున్నారు.

# అమరుల త్యాగం మరువలేనిది:

**ఎస్ఐ సతీష్ రెడ్డి**



**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14:** పుల్వామా దాడిలో మృతి చెందిన అమరుల త్యాగం భారతదేశ ప్రజలు మరువలేనిదని హాలియా ఎస్ఐ సతీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం హలియ పబ్లిక్ స్కూల్లో వీర జవాన్లను స్మరించుకుంటూ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారికి ఘనంగా నివాళులు అర్పించారు. సందర్భంగా మాట్లాడుతూ భారత దేశ చరిత్రలో ఇది ఒక చీకటి రోజు అని సరిగ్గా 5 ఏళ్ల క్రితం ఈరోజున భారత భద్రత బలగాలపై ఉగ్రవాదులు జరిపిన దాడులో 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు దేశ రక్షణలో అమరులయ్యారని వారి త్యాగం దేశ ప్రజలు మరువలేనిదని అన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ మేడిపల్లి మోహన్ రావు, జిల్లా రైస్ మిల్లర్స్ గౌరవాధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, డైరెక్టర్లు శ్రీనివాసులు, ప్రిన్సిపల్ గోపీనాయర్, ప్రముఖులు వీరమల్ల శ్రీనివాస్, పేలపూడి బాలకృష్ణ, రేపాల వెంకన్న, పిఈటి ఎడవల్లి రాంబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొవ్వొత్తులతో ర్యాలీ

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14:** అనుమల మండలం హాలియా పట్టణంలో పుల్వామా దాడిలో అమరవీరులైన జవాన్లను స్మరించుకుంటూ శుక్రవారం రాత్రి వారి చిత్రపటానికి కొవ్వొత్తులతో నివాళులు అర్పించిన బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్, ఘ్భ్బ కార్యకర్తలు. ఈ సందర్భంగా హాలియా ప్రధాన వీధుల్లో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వడ్డే సతీష్ రెడ్డి, పాతనబోయిన సురేష్, అనీష్, మారపాకుల మల్లికార్జున గౌడ్, సతీష్, గౌడ్, అనుముల ప్రశాంత్, బొమ్మపాల కోటేష్, జగదీష్, చిట్టిమల్ల శివ, మధు ,రాకేష్, పునీత్, సుబ్బు, అనిల్, జై కృష్ణ, ప్రదీప్, నాగరాజు, శంకర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ కబడ్డీ పోటీలలో నలగొండ జిల్లా కు చెందిన క్రీడాకారిణి ఎంపిక


*హాలియా, ప్రభాత వార్త, ఫిబ్రవరి 14:*



తెలంగాణ రాష్ట్ర మహిళా సీనియర్ కబడ్డీ పోటీలలో నల్గొండ జిల్లా నుండి హాలియా మున్సిపాలిటీ ఇబ్రహీంపేటకు చెందిన ఆయేషా క్రీడాకారిణి ఎంపికైనట్లు కోచ్ అన్వర్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 15, 16,17,18 తేదీలలో హర్యానాలో జరగబోయే 71 వ సీనియర్ మహిళా జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొననున్నది. గుజరాత్ రాష్ట్రం గాంధీనగర్ లో ఉన్నటువంటి సాయి అకాడమీకి తెలంగాణ రాష్ట్రం నుండి ఆయేషా ఖేలో ఇండియా భారత మహిళా కబడ్డీ జట్టు శిక్షణ శిబిరమునకు కూడా ఎంపికైంది. ఇబ్రహీంపేట నుండి రాష్ట్ర సరిహద్దులు దాటి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చే విధంగా తన ఆట ప్రతిభ కనబరచాలని గ్రామ పెద్దలు మరియు మున్సిపాలిటీ ప్రజలు క్రీడాకారిని అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

# ప్రమాణ స్వీకారానికి తరలివెళ్లిన యువజన కాంగ్రెస్ నాయకులు

*హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14:*



గాంధీభవన్ లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ప్రమాణ స్వీకార మహోత్సవానికి నాగార్జునసాగర్ నియోజక వర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్ రెడ్డి భానుచందర్ రెడ్డి ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ నియోజకవర్గం నుండి యువజన కాంగ్రెస్ నాయకులు తరలి వెళ్లారు. కార్యక్రమంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు నకిరేకంటి సైదులు మాదిగ, కమతం జగదీశ్వర్ రెడ్డి ,గుర్రం అమరేందర్ రెడ్డి , హరినాయక్, ఐతగోని మధు, అలుగుబెల్లి సందీప్ రెడ్డి , గుండెబోయిన వేణుగౌడ్, బొమ్ము సాయి, రేపాకుల సాయికుమార్, షరీఫుద్దీన్, గణేష్ నాయక్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతునికి నివాళులు అర్పించిన బత్తుల ఉషయ్య

*నార్కట్‌పల్లి,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*



మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన పిట్టల రామ లింగయ్య శుక్రవారం అనారోగ్యంతో అకాలమరణం చెందారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య రామలింగయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు.నివాళులు అర్పించిన వారిలో గ్రామ మాజి ఉపసర్పనంచ్ వడ్డే భూపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.రామలింగయ్య మృతి పట్ల ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలపారు.

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి



**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా రూ.4000 రూపాయల నిరుద్యోగ భృతి, విద్యార్థినులకు స్కూటీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పోస్టు కార్డ్ రాసి నిరసన తెలిపిన మహాత్మాగాంధీ యూనివర్సిటీ విద్యార్థినులు.

# క్షయ రహిత తెలంగాణే లక్ష్యంగా నిర్ధారణ శిబిరం

### డాక్టర్ వినయ్ కుమార్

**మునగాల ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త)**

ప్రతి ఒక్కరి పై దృష్టి క్షయ రహిత తెలంగాణ లక్ష్యంగా అనే నినాదంతో రేపాల వైద్యశాల ఆధ్వర్యంలో తాడువాయి లో నిక్షయ శివిర్ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రేపాల వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ టీబీ లక్షణాలు ఎడతెరపి లేని దగ్గు,జ్వరం,ఆయాసం, ఆకలి మందగించటం, బరువు కోల్పోవడం, వీటిలో ఒకటి, రెండు లక్షణాలు ఉన్నట్లయితే టిబి కేసులుగా అనుమానించి పరీక్షలో చేయించుకోవాలని తెలిపారు. ఒక వేళ నిర్ధారణ అయితే మందులు వాడి పూర్తిగా నిర్మూలించ వచ్చునని తెలిపారు. నిర్లక్ష్యం చేస్తే సంవత్సరంలో 15 నుండి 20 మందికి టిబి వ్యాధి అంటుకునే అవకాశం ఉన్నందున,ఈ వ్యాధి ఎక్కువగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నారని అన్నారు.వారికి 60 సంవత్సరాల పైబడిన వారు స్ట్రీట్ వెండర్స్, గతంలో టిబి మందులు వాడిన వారు, ఫ్యాక్టరీలో పనిచేవారిని గుర్తించి పరీక్షలు నిర్వహించాలని ఆరోగ్య సిబ్బందినీ సూచించారు.ఈ వంద రోజుల నిక్షయ శివర్ కార్యక్రమం భాగంగా జరుగుతుందని ప్రారంభ దశలో గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా మందులు ఆరు నెలలు పాటు మందులు వాడితే టిబి జబ్బు పూర్తిగా నయం



అవు తుందని తెలిపారు . సకాలంలో ప్రతి ఒక్కరు పరీక్షలు నిర్వహించు కోవాలని ప్రజలను కోరారు. 44 మంది వద్ద నుండి తెమడ శాంపిల్స్ తీసుకోవడం జరిగింది 44 మందికి శ్రీ ఎక్స్రే పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఆరోగ్యవిస్తరణ అధికారి బి భాస్కర్ రాజు,.ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ వైష్ణవి,శీగిలీ సుభాషిని శీగిలీలీ సైదులు ల్యాబ్ టెక్నీషియన్ ఫణిందర్, టిబినోడల్ పర్సన్ రామకృష్ణ,.ఎన్ సి డి నోడల్ పర్సన్ లింగయ్య ఏఎన్ఎంలు సుచరిత, పావని, లలిత , మయూరి కలమ్మ ఆశ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి.

**కోదాడ టౌన్ ఫిబ్రవరి 14 (ప్రభాత వార్త)**



ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గం ఏం ఎల్ సి స్వాతంత్ర అభ్యర్థి పన్నాల గోపాలరెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక ఏం ఎస్ కళాశాలలో జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయుడిగా పదవీవిరమణ చేసిన అనంతరం ఉపాధ్యాయుల, విద్యారంగం సమస్యల పరిష్కారం కొరకు నిబద్ధతతో పనిచేశానన్నారు. విద్య రంగంలో కార్పోరేట్ సంస్థలు ప్రవేశించటంతో పేదలకు విద్య దూరమావటమే కాకుండా చిన్న, చిన్న పాఠశాలలు దివాళా అంచులకు చేరాయన్నారు విద్యా, వైద్యం ప్రజలకు అందుబాటులో తీసుకొనిరావటానికి కృషి చేస్తానని తెలిపారు. విద్యావ్యవస్థను గాడిలో పెట్టేందుకు ఏం ఎల్ సి గా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అందరించాలని కోరారు. సి సి ఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధంగా అమలుకు కృషి చేస్తన్నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్. ప్రభాకర్ రెడ్డి, స్వామి, పి నాగిరెడ్డి, చిన్ని, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## 47వ వార్షికోత్సవ ఆహ్వాన శుభ పత్రిక ఆవిష్కరణ

**మునగాల ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త)**

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మునగాల మండల కేంద్రం లోని వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయంలో శ్రీ కాశీ మహేశ్వర శ్రీ గోవిందంబ సమేత జగద్గురు వీరబ్రహ్మేంద్ర స్వామి మూల వారి కళ్యాణం మహోత్సవములు శుభ పత్రికను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ 24వ తేదీ సోమవారం నుండి 28 శుక్రవారం వరకు వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవాలయంలో 47 వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక ధర్మకర్త ముత్యాల సత్యనారాయణ



ప్రధానార్చకులు బాణాల లక్ష్మణ చార్యులు దేవాలయ అధ్యక్షుడు వీరాచారి అనంతోజు సుభాష్ చంద్రబోస్ కాశీ నాగార్జున చారి వేలాది వెంకటప్ప చారి బంగారావు శ్రీనివాస్ ముత్యాల వెంకటేశ్వర్లు ముత్యాల శివ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న గట్టు జాతరకు ఏర్పాట్లు పూర్తి

**కోదాడ, ఫిబ్రవరి 14, (ప్రభాతవార్త):**



సూర్యాపేట జిల్లాలో దురాజ్పల్లి లింగమంతుల స్వామి పెద్దగట్టు జాతర తరహాలో కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం శివారులో గల లింగమంతుల స్వామి చిన్న గట్టు జాతర ఈనెల 16 నుండి ప్రారంభం కానున్నట్లు దేవాలయ చైర్మన్ కంచు కంటి బాబు శుక్రవారం తెలిపారు. ఈనెల 16వ తేదీన ప్రభ బండ్లు గంపల ఊరేగింపుతో కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. 17న స్వామివారికి విశేష అభిషేకాలు, ప్రత్యేక పూజలు, 18న చంద్ర పట్నం కార్యక్రమంతో జాతర ముగుస్తుందన్నారు. జాతరను పురస్కరించుకొని ఖమ్మం నల్గొండ జిల్లాల పరిధిలో ఎడ్ల పందాలను నిర్వహించనున్నట్లు, అదే విధంగా క్రికెట్, కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**నడిగూడెం, ఫిబ్రవరి 14, (ప్రభాతవార్త):**

నేడు నడిగూడెం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి విద్యుత్తు లైనులకు అడ్డుగా ఉన్న కంప చెట్లను తొలగించ నున్నందున విద్యుత్ సరఫరాలో జరిగే అంతరాయానికి సహకరించాలని ట్రాన్స్కో అసిస్టెంట్ ఇంజనీర్ కె సైదయ్య తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నడిగూడెం వ్యవసాయ ఫీడర్ విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగు తుంది అన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.

## నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం

**కోదాడ, ఫిబ్రవరి 14, (ప్రభాతవార్త) :**

మండల పరిధిలోని పలు గ్రామాలలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని రూరల్ ఏఈ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్తు తీగలకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగిస్తున్నందున శనివారం ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు మండల పరిధిలోని ఎర్రవరం, రామలక్ష్మీపురం, బిక్య తండా గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయము ఉంటుంది కావున వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు




## రోడ్డు నిర్మాణానికి కలగని మోక్షం

**నడిగూడెం, ఫిబ్రవరి 14, (ప్రభాతవార్త):**

మండలంలోని నారాయణపురం క్రాస్ రోడ్ నుండి కిలోమీటర్ దూరం రహదారి అధ్వానంగా తయారై రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఏళ్ల తరబడి రోడ్డు అధ్వానంగా ఉన్నప్పటికీ బీటీ రోడ్డు నిర్మాణంలో జాప్యం చేస్తున్నారు. నిధులు మంజూరైనప్పటికీ రోడ్డు నిర్మాణ ము చేయడం లేదు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గుంటలు పడి కంకర తేలి రోడ్డు అధ్వాన్నంగా తయారయింది. పాదాచారులు సైతం నడిచి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. బీటీ రోడ్డునిర్మాణము చేపట్టాలని గతంలో ఆందోళనలు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. రోజు ఈ రహదారి గుండా ఎన్నో గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. అధ్వాన రోడ్డుతో అవస్థలు తప్పడం లేదు. సిరిపురం వల్లపురం నడిగూడెం రామచంద్రాపురం కరివిరాల నడిగూడెం తదితర గ్రామాలకు నిత్యం వందల సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తాయి. రాత్రి వేళల్లో ప్రయాణించటం ఇబ్బందిగా మారింది. ద్విచక్ర వాహన చోదకులు కింద పడుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. వెంటనే బిటి రోడ్డు నిర్మాణం చేపట్టి రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎంపీడీవో గా సంజీవయ్య

**నడిగూడెం, ఫిబ్రవరి 14, (ప్రభాతవార్త):**



నడిగూడెం మండలం రీడి పై ఎంపీడీవో గా దాసరి సంజీవయ్య శుక్ర వారం బాధ్యతలు చేపట్టారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు పెన్ పహాడ్ మండలంలో మండల పంచాయత్ అధికారిగా ఆయన పని చేశారు. మండలంలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఏ సమస్యలున్న తన దృష్టికి తీసుకురావాల న్నారు.

## న్యాయమూర్తి పై దాడి హేయమైన చర్య

**కోదాడ, ఫిబ్రవరి 14, (ప్రభాతవార్త) :**

న్యాయవస్థలో భాగమైన న్యాయవాదులతో పాటు న్యాయమూర్తులపై దాడి జరగటం దారుణమని, న్యాయమూర్తులపై దాడులను ప్రతి ఒక్కరూ ఖండించాలని కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ ఆర్ కె మూర్తి అన్నారు. రంగారెడ్డి జిల్లా కోర్టులో గురువారం న్యాయమూర్తి పై నిందితుడి దాడిని నిరసిస్తూ శుక్రవారం కోదాడ పట్టణంలో న్యాయ వాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గౌరవప్రదమైన న్యాయవ్యవస్థలో గతంలో న్యాయవాదులపై దాడులు జరుగుతున్నాయని, ఇప్పుడు న్యాయ మూర్తులపై దాడులు జరగటం విచారకరమన్నారు. న్యాయవాదులపై న్యాయమూర్తి పై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు తీసుకువచ్చి వాటిని అమలు చేయాలన్నారు. దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గట్ల నరసింహారావు, ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రామిరెడ్డి, కార్యవర్గం కోదూరు వెంకటేశ్వరరావు, హేమలత, ధనలక్ష్మి, దొడ్డా శ్రీధర్, సీనియర్ న్యాయవాదులు సాధు శరత్ బాబు, ఎం వి ఎస్ శాస్త్రి, ఎడ్లపల్లి వెంకటేశ్వర్లు, రాజన్న, మంగయ్య గౌడ్, ఉయ్యాల నరసయ్య, అబ్దుల్ రహీమ్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పూర్తి చేయాలి

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*

:రాష్ట్ర ప్రభుత్వము రాబోయే బడ్జెట్లో బస్వాపురం రిజర్వాయర్ కు రూ. 500 కోట్ల కేటాయించి వెంటనే పూర్తి చేయాలని, ముంపునకు గురైన నిర్వాసితులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించి పునరావాసం కల్పించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. పట్టణ కేంద్రంలోని సుందరయ్య భవన్ లో శుక్రవారం సిపిఎం మండల కార్యదర్శివర్గ సమావేశం నిర్వహించారు. సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో సాగు, త్రాగు నీటికి కీలకంగా ఉపయోగపడే బస్వాపురం రిజర్వాయర్ నిర్మాణ కాంట్రాక్టర్ కు డబ్బులు చెల్లించకపోవడంతో రిజర్వాయర్ నిర్మాణం పూర్తి కావడం లేదని రిజర్వాయర్ కు సంబంధించిన పెండింగ్ నిధులను ఈ బడ్జెట్లో కేటాయింపులు చేసి నిధులను విడుదల చేస్తే రైతాంగానికి ఉపయోగపడుతుందని, వందలాది ఎకరాలు సాగులోకి రావడం వల్ల వ్యవసాయ కూలీలకు పని దొరుకుతుందని, నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. రిజర్వాయర్లో ముంపునకు గురవుతున్న బి.ఎన్ తిమ్మాపురం, లప్పానాయక్ తండ, చొక్లా తండ ముంపు బాధితులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వము ఎన్నికల ముందు



ప్రకటించిన అన్ని సంక్షేమ పథకాల అమలుకు రాబోవు బడ్జెట్లో తగిన నిధులు కేటాయించాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పది లక్షల రూపాయలు కేటాయించాలని, కార్పొరేషన్లకు నిధులు కేటాయించి వాటి ద్వారా దళిత, గిరిజన, వెనకబడ్డ తరగతులు, మైనార్టీల సంక్షేమానికి పాటుపడాలని నర్సింహ ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య , మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, కొండ అశోక్ , కొండమడుగు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి వార్త

## అపార్ నమోదులో వేగం పెంచాలి

### జిల్లా విద్యాధికారి సత్యనారాయ

*బీబీనగర్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*



విద్యార్థుల అపార్ నమోదు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా విద్యాధికారి కె. సత్య నారాయణ తెలిపారు. మండలంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలను శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడే అపార్ నమోదు చేయడంలో వేగం పెంచాల్సిందిగా అన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థుల ప్రగతిని, పాఠశాలల రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల కోసం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆధార్ కేంద్రమును పరిశీలించి పలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గార్లపాటి సురేష్ రెడ్డి జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రీహరి అయ్యంగార్ లు పాల్గొన్నారు.

## జస్టిస్ శమీమ్ అక్తర్ రిపోర్ట్స్ దగ్ధం

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:*

ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ, రాజ్యాంగాన్ని రక్షించుకుందాం అంటూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి, మాల మహానాడుల ఆధ్వర్యంలోజస్టిస్ శమీమ్ అక్తర్ రిపోర్ట్స్ ను దగ్ధం చేశారు. పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం మాల మహానాడు, వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగాన్ని రక్షించాలి అంటూ నినాదాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. 341 ఆర్టికల్ కు విరుద్ధంగా ఎస్సీ వర్గీకరణ చేపట్టడం రాజ్యాంగ విరుద్ధం అన్నారు. పాలకులకు చిత్తశుద్ధి ఉంటే రిజర్వేషన్లు పెంచాలన్నారు.రాబోయే ఎన్నికల్లో మాలల సత్తా చూపిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణను వెనుకకు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఉద్యమాలు చేపడతామని, ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తామని అన్నారు. కార్యక్రమంలో ఎస్సీ



వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు కంచి మల్లయ్య , దొంత సత్యం, అరిగే శంకర్ , బొంతల నర్సింగరావు , మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు రాస మల్ల సుదర్శన్ ,నిలుగొండ శివ శంకర్ ,బత్తుల బాబు , కస్తూరి సత్యనారాయణ , ఎడబోయిన రమేష్ , భూతం యాదగిరి ,ఉద్యోగ సంఘ నాయకుడు గద్దం యాదగిరి ,మాదాసు వినోద్ , సంగిశెట్టి స్వామి దాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

*బీబీనగర్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:*




గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీటీసీ కడెం చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మాజీ సర్పంచ్ దివంగత కడెం బీరప్ప జ్ఞాపకార్థం అభినవ్ కంటే ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య శిబిరాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని తెలిపారు.* గణేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ కడెం రాజేష్ బాబు, మాజీ ఉపసర్పంచ్ రంగ కృష్ణవేణి గోపాల్ గౌడ్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్ కుమార్, హెచ్ ఈ ఓ ప్రవీణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి కే. అలివేలు నాయకులు పంజాల ఆంజనేయులు గౌడ్, సుదర్శన్ రెడ్డి, భాస్కర్ గౌడ్, ఆంజనేయులు, శ్రీనివాస్ గౌడ్ శ్రీరాం గౌడ్, భాష రమేష్, మహేష్ గౌడ్, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా రాజరాజేశ్వరి దేవి కళ్యాణం మహోత్సవం

*బీబీనగర్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని భక్తాంజనేయ రాజరాజేశ్వరి దేవి ఆలయంలో శుక్రవారం రాజరాజేశ్వరి దేవి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం అనంతరం మాజీ ఎంపిటిసి గోలి సునీత నరేందర్ రెడ్డి దంపతులు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, పంజాల జైహింద్ గౌడ్, జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ గద్దం బాలకృష్ణ గౌడ్, పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,



మాజీ ఎంపీటీసీ పంజాల వెంకటేష్ గౌడ్, గద్దం బాల్ రెడ్డి, కాసుల ఆంజనేయులు గౌడ్, పంజాల సత్తయ్య గౌడ్, ప్రవీణ్ గౌడ్, మంగలింగేశ్, బెండ ప్రవీణ్, శ్రీశైలం, నరేష్, లాలయ్య, గణేష్, వెంకటేష్ గౌడ్, ఆగమయ్య గౌడ్, ఎండి అక్బర్, శివకుమార్, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ బస్వరాజు యాదవ్, కాసుల రఘునందన్ గౌడ్, ఎండి మోహిన్, నరసింహారెడ్డి, శ్రీకాంత్ గౌడ్ నాయకులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెరులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

*రామన్నపేట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*



వడ్డెరులను ఎస్టీ జాబితాలో చేర్చాలని వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు దండుగుల సమ్మయ్య ప్రభుత్వాన్ని కోరారు. రామన్నపేటలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా వడ్డె రులు 45 లక్షలకుపైగా జనాభా కలిగి ఉన్నా అధికారంలోకి వచ్చిన ఏ ప్రభుత్వాలు వడ్డెరులను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వడ్డెరుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. వడ్డెరులకు జనాభా ప్రాతిపాదికన నామినేటెడ్ పదవులు ఇవ్వాలని, వడ్డెరుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వడ్డెరులకు నిధులు కేటాయించి సహకరించాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంట్రాక్ట్ లైసెన్స్ కలిగిన వడ్డెరులకు పనులలో ప్రాధాన్యత ఇవ్వాలని, వడ్డెరులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి వడ్డెరుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రమాదాల్లో మృతి చెందిన వడ్డెరులను ఆదుకోవాలన్నారు.

## ప్రమాద బీమా పాలసీ పథకాన్ని గౌడ కులస్తులు సద్వినియోగం చేసుకోవాలి

### గౌడ సంఘము మండల గౌరవ అధ్యక్షులు గద్దం దశరథ గౌడ్.

*ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 14 ప్రభాత వార్త:*

నిత్యం ప్రమాదం అంచున వృత్తిని నిర్వహిస్తున్న గీత కార్మికుల కుటుంబాలకు ప్రమాద బీమా పాలసీ పథకాన్ని గౌడ సంఘం కులస్తులు సద్వినియోగం చేసుకోవాలని గౌడ సంఘం మండల గౌరవ అధ్యక్షులు గద్దం దశరథ గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని గౌడ సంఘము కార్యాలయంలో గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నర్సయ్య గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గద్దం దశరథ గౌడ్ మాట్లాడుతూ ప్రతి నిత్యం ప్రాణంతో చెలగాటమాడే మన గౌడ వృత్తి ఎంతో ప్రమాదకరమైందని అన్నారు.కావున పోస్టల్ డిపార్ట్మెంట్ వారు ప్రవేశపెట్టిన ఈ ప్రమాద బీమా పాలసీని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని,గ్రామంలోని గీత వృత్తి చేసుకునే గౌడ సంఘం కులస్తులకు ఆసరాగా ఉండేందుకు సంఘంలోని సభ్యులకు నా సొంత డబ్బులతో,కొండిన్య అసోసియేషన్ హాఫ్ నార్త్ అమెరికా సౌజన్యంతో కలిసి ఈ పాలసీ చేపిస్తున్నామని తెలిపారు. కావున గౌడ కులస్తులు అందరూ ప్రమాద బీమాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర నాయకులు చందర్ గౌడ్, గౌడ సంఘం ఉపాధ్యక్షులు నాతి రాజు, ప్రధాన కార్యదర్శి బొడిగ వెంకన్న, డైరెక్టర్లు చెరుకు కృష్ణమూర్తి, బత్తిని నరసయ్య, రంగ స్వామి,ది నాగరాజు, గౌడ సంఘం నాయకులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.



# జల్లయ్యకు నివాళులర్పించిన ఆరేళ్ల సైదులు

*మునుగోడు,14ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని బిజెపి పార్టీ దళితమోర్చా రాష్ట్ర నాయకుడు దుబ్బ జల్లయ్య మరణం బాధాకరమని మునుగోడు కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఆరేళ్ల సైదులు అన్నారు.శుక్రవారం దుబ్బ జల్లయ్య పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి,వారి కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రజలకుచేసే సేవ నచ్చి ,ఆయన మార్గంలోనే మునుగోడు పట్టణ ప్రజలకు తనవంతు సహాయంగా సేవ చేస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకన్న,మాజీ ఎంపిటిసి పందుల భాస్కర్,బొడ్డు యాదయ్య, బొల్లం వెంకన్నయాదవ్, చిలువేరు సుదర్శన్, ముచ్చపోతుల శ్రీనివాస్,ఎమ్మార్పిఎస్ మాజీ మండలాధ్యక్షుడు పందుల సంపత్ కుమార్,పోలె వెంకన్న,దుబ్బ గోపాల్‌న,దుబ్బ వెంకన్న, పందుల నరసింహ,దుబ్బ ప్రభాకర్, తదితరులు ఉన్నారు.



# దుబ్బ జల్లయ్య మరణం పార్టీకి తీరని లోటు

...బిజెపి మండల నాయకులు

**మునుగోడు,14ఫిబ్రవరి,ప్రభాతవార్త:** మునుగోడు మండల కేంద్రానికి చెందిన బిజెపి పార్టీ దళితమోర్చా రాష్ట్ర నాయకుడు దుబ్బ జల్లయ్య అకాల మరణం చెందడం పార్టీ తీరని లోటని మండల నాయకులు అన్నారు.శుక్రవారం జల్లయ్య పార్థీవదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన కుటుంబానికి మండల అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య చేతులమీదుగా 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్,రాష్ట్ర నాయకులు భవనం మధుసూదన్‌రెడ్డి,దళితమోర్చా జిల్లా అధ్యక్షులు పెరిక మునికుమార్,జిల్లా కార్యదర్శి బోడి అశోక్‌గౌడ్,జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్‌గౌడ్, సీనియర్ నాయకులు బొలుగురి రమేష్,మండల ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి సతీష్,ఉపాధ్యక్షులు పందుల యాదయ్య,మైనార్టీ మోర్చా జిల్లా నాయకులు ఎండి మాజీద్,జిల్లా కార్మిక విభాగం నాయకులు చింత శివరామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

*చింతపల్లి,14ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా పాత్రవహించి మిగతా విద్యార్థులకు పాఠాలు బోధించడం జరిగిందని ప్రధానోపాధ్యాయురాలు రమావత్ లక్ష్మి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులుగా వ్యవహరించి విద్యార్థులు పాఠశాలలోని మిగతా విద్యార్థులకు పాఠాలు బోధించడం జరిగిందన్నారు. మిగతా విద్యార్థులు సబ్జెక్టులవారిగా వారివారి పాత్ర నిర్వహించారని అన్నారు. పాఠశాల హెడ్మాస్టర్‌గా కోప్పర అంజలి,విద్యాశాఖ మంత్రిగా ఐశ్వర్య, కలెక్టర్‌గా కీర్తన,డిఈవో కీర్తి,ఎంపిగా సుష్మ,ఎమ్మెల్యేగా నిఖిల్, ఎంఈవోగా అశ్విని,ఎమ్మార్వోగా తేజశ్రీ,ఎండివోగా నందిని,సర్పంచ్‌గా మనుష, జడ్పీటిసిగా శ్రావ్య,ఎంపిటిసిగా శైలజ వ్యవహించడం జరిగిందన్నారు. దీనివల్ల నిజ జీవితంలో కూడా సమాజంలో ఏవిదంగా ఉండాలనే విషయంలో స్వీయ అనుభవంద్వారా విద్యార్థులకు స్వయంగా తెలుస్తుందని లక్ష్మి తెలిపారు.విద్యార్థులు అందరూ వారి జీవితంగా ఒక లక్ష్యాన్ని ఎంచుకొని అది నెరవేర్చుకునేవిదంగా కృషి చేయాలని తెలియ జేశారు. ముఖ్యంగా పదవ తరగతి చదివే విద్యార్థులకు వారి పైచదువులకు తొలిమెట్టుగా భావించి కష్టపడి చదివి పాఠశాలకు ,వారి తల్లిదండ్రులకు పేరు తీసుకొచ్చేవిదంగా అందరూ ఉత్తీర్ణులు కావాలని ,పాఠశాలపేరు చిరస్థాయిగా నిలపాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జగ్రామ్, శ్రీధర్‌రావు, అనంతరెడ్డి, వెంకటయ్య, లచ్చలి, ఏడుకొండలు, కృష్ణ, వినోద్, తదితరులు పాల్గొన్నారు.


# ఆత్మ రక్షణకు కరాటే నేర్చుకోవాలి

...ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి

*చింతపల్లి,14ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

శరీర దారుఢ్యం పెంపొందించడంతోపాటు ,ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరమని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి అన్నారు.శుక్రవారం పాఠశాలలోని విద్యార్థినిలకు కరాటే మాస్టర్ సురేష్ ఆధ్వర్యంలో కరాటే,ఫిట్నెస్ శిక్షణను నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి మాట్లాడుతూ ఇటీవల కాలంలో బాలికలు,

మహిళలపై జరుగుతున్న దాడుల గురించి వివరించారు.ఇలాంటి పరిస్థితులలో చిన్నప్పటినుంచే బాలికలకు కరాటే,మార్షల్ ఆర్ట్స్ నేర్పించాలని అన్నారు. దీనివల్ల పిల్లలు కూడా చిన్నప్పటినుంచే శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు.కేవలం చదువే కాకుండా విద్యార్థులను క్రీడలవైపు కూడా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు.పిల్లలకు తమ ఆత్మరక్షణ కోసం కరాటేలో శిక్షణ అందించిన మాస్టర్ సురేష్‌ను అభినందించారు. అందరికీ జీవితంలో కరాటే అనేది ముఖ్యమైనదని,ప్రతి ఒక్కరికీ అవసరమైన సమయం లో ఉపయోగపడుతుందని ,కొందరికి ఉపాధికూడా కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు అన్వర్, సుధీర్, సౌజన్య,బాల్‌రెడ్డి,రవికుమార్, శివలీల, మునిపాల్,తదితరులు పాల్గొన్నారు.



# స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*



జిల్లాలోనే ప్రసిద్ధ హరిహర క్షేత్రాలలో ఒకటైన మండలంలోని గోప లాయిపల్లి శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహించిన స్వామి వారి కళ్యాణోత్సవంలో ఆంధ్రప్రదేశ్ మాజి సమాచార హక్కు చట్టం కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్వాహకులు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధి దినదినాభివృధిగా సాగడం ఎంతో హర్షణీయమని అన్నారు. సంతానం లేని వారికి సంతాన వేణుగోపాలస్వామి ఆశీస్సులతో త్వరితగతిన సంతాన భాగ్యం కలుగుతందని ఎంతో మంది నమ్మిక అన్నారు.వార్షికోత్సవ కార్యక్రమాలలో పాల్గొంటున్న భక్తులకు అభినందనలు తెలిపారు.అదేవిధంగా ఆలయ అభివృద్ధికి పాటుపడుతున్న చైర్మన్‌ను అభినందించారు.




# బెదిరింపులకు గురి చేసిన వ్యక్తి అరెస్ట్

*చండూరు,14ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

బెదిరింపులకు పాల్పడిన శేఖర్ అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు చండూరు ఎస్.ఐ ఎన్.వెంకన్న తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం చండూరు పట్టణానికి చిట్టిప్రోలు మహేష్‌ను డబ్బుల విషయంలో అన్నెపర్తి శేఖర్ దుర్భాషలాడి,కొట్టడమేకాకుండా ,బెదిరింపులకు పాల్పడినట్లు బాధితుడి ఫిర్యాదు మేరకు అన్నెపర్తి శేఖర్‌పై కేసు నమోదు చేసి,అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్ఐ తెలిపారు.

# ఏసిబికి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన మర్రిగూడ సర్వేయర్ రవికుమార్ నాయక్

*మర్రిగూడ,14ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



మర్రిగూడ సర్వేయర్ రవికుమార్ నాయక్ ఏసిబికి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టు బడ్డాడు. మండలంలోని సరంపేట గ్రామానికి చెందిన ఓ రైతు భూమి 8గుంటల సర్వే విషయమై స్థానిక సర్వేయర్ రవికుమార్ నాయక్ 15 వేల రూపాయల లంచం డిమాండ్ చేయడంతో ,రైతు నల్లగొండ ఏసీబి అధి కారులను ఆశ్రయించారు.శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో రైతునుండి సర్వేయర్ రవికుమార్ నాయక్ 12వేల రూపాయలు తీసు కుంటుండగా, ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అధికారులు రికార్డులను క్షణ్ణంగా తనిఖీలు చేశారు.ఇదిలా ఉండగా, గతంలో మర్రిగూడ మండలంలోని తహసీల్దార్ మహేందర్‌రెడ్డి,కార్యదర్శి లాలయ్య సైతం ఏసీబీ అధికారులకు పట్టుబడినప్పటికీ అధికారుల తీరుమారకపోవడం గమనార్హం.

# దళితులను ఇబ్బంది పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి

*నార్కట్‌పల్లి,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*



నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం ఏపీ లింగోటం గ్రామంలో మాదిగ కులానికి చెందిన మేడి యాదయ్య తండ్రి లింగయ్య సర్వేనెంబర్ 355/ఊలో గల ఎకరం ఆరు గుంటల వ్యవసాయ భూమి కలదు, అందులో గత కొద్ది సంవత్సరాలుగా వరి నాట్లు పెట్టి జీవనం సాగిస్తున్నారు. గురువారం మిట్టమధ్యాహ్నం ఎవరు లేని సమయంలో గుమ్మలబాయి గ్రామానికి చెందిన అగ్రకులం కు చెందినటువంటి దోనాల నాగార్జున రెడ్డి తండ్రిమల్లారెడ్డి జెసిబి తో ఎకరం ఆరు గుంటలలో ఉన్నటువంటి వరి పొలాన్ని మొత్తం నాశనం చేశారని బాధితులు ఆరోపించారు.తమ పంటను నాశనం చేసిన వ్యక్తిపై చట్ట పరంగా ఎస్సీ, ఎస్టీఅట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రజాసంఘాలు కు లసంఘాలు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేయడానికి అందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. 24 గంటల్లోగా ఆ వ్యక్తిని అరెస్టు చేసి శిక్షించకపోతే గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు వివిధ రూపాలలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని కూడా ఈ సందర్భంగా హెచ్చరించారు. అదేవిధంగా న్యాయస్థానాన్ని తప్పుదోవ పట్టించి తప్పుడు పత్రాలను సృష్టించి సంతకాలను ఫోర్జరీ చేసి అక్రమంగా న్యాయస్థానం ద్వారా పట్టా చేసుకున్న సదరు వ్యక్తిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు న్యాయస్థానాన్ని మోసం చేసినందుకు కఠినంగా శిక్షించి మాదిగ కులానికి చెందిన మేడి యాదయ్య కు పట్టా తిరిగి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# గ్రామీణ బ్యాంకుల సేవలు ప్రశంసనీయం

### తెలంగాణ గ్రామీణ బ్యాంకు పల్లె ప్రజలకు అండగా హితోధిక మైన సేవలు చేస్తుంది
### డా.బెల్లి యాదయ్య ప్రధానాచార్యులు




**నకిరేకల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 14** నగరికల్ పట్టణంలోని తిప్పర్తి రోడ్డు తెలంగాణ గ్రామీణ బ్యాంకులో నిర్వహించిన ప్రభుత్వ రంగ బ్యాంకులు అవగాహన కార్యక్రమంలో మాట్లాడిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బెల్లి యాదయ్య మాట్లాడుతూ ప్రజల డబ్బుకు పూర్తి భద్రత కల్పిస్తూ హేతు బద్ధమైన వడ్డీచెల్లిస్తూ, ఖాతాదారుల అవసరాలను తీరుస్తూ మార్కెట్లో కన్న తక్కువ వడ్డీకి ఋణాలిస్తూ బ్యాంకులు దేశ ఆర్థికాభివృద్ధికి తమ వంతుగా దోహదపడుతున్నాయని,మరీ ముఖ్యంగా తెలంగాణా గ్రామీణ బ్యాంకు పల్లె ప్రజలకు అండగా హితోధికమైన సేవలను చేస్తుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య అన్నారు.ఈ రోజు కళాశాల వాణిజ్యశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నకిరేల్ పట్టణంలోని తిప్పర్తి రోడ్ తెలంగాణా గ్రామీణ బ్యాంకులో నిర్వహించిన ఖిప్రభుత్వరంగ బ్యాంకులు అవగాహనఖి కార్యక్రమానికి అధ్యక్షత వహించి డా.బెల్లి యాదయ్య మాట్లాడారు. విద్యార్థులకు బ్యాంకు సేవలను కార్యకలాపాలాను దగ్గరగా చూసే అవకాశం కలిగిందని, తమ తమ గ్రామాల్లో గ్రామీణ బ్యాంకు సేవల విస్తరణకు విద్యార్థులు ప్రచారకులుగానూ వ్యవహరించే సామర్థం బ్యాంకు సందర్శన కల్పించిందని ప్రధానాచార్యులు అన్నారు. కార్యక్రమానికి ప్రత్యేక అతథిగా విచ్చేసిన గ్రామీణ బ్యాంకు మేనేజర్ జి.రాము మాట్లాడుతూ బ్యాంకును వ్యాపారిగా మాత్రమే చూడకుండా పౌర సేవల కేంద్రంగానూ ఖాతా దారులు గుర్తించాలని, గ్రామీణ బ్యాంకు సేవలను కూలీలు, చిరు వ్యాపారులు, అల్పాదాయ వర్గాలవారు కూడా పొందవచ్చునని, విద్యా ఋణాలను కూడా ఇస్తామని విద్యార్థులకు బ్యాంకింగ్ రంగంపై అవగాహన కల్పించారు.వైస్ ప్రిన్సిపాల్ నాగు,అధ్యాపకులు ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాసాచారి,ఉపేందర్,శ్రీనివాస్ మాట్లాడుతూ బ్యాంకుల జాతీయీకరణ దేశఆర్థిక సుస్థిరతకు దోహదపడిందని,గ్రామీణ బ్యాంకుల ఏర్పాటుతో ఆర్థిక వృద్ధి గ్రామసీమలకు మరింతగా విస్తరిస్తాము

# విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో ఇన్స్పెక్టర్ సామ్యానాయక్





**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని తెలంగాణ యాంటీ నార్కోటిక్ ఇన్స్పెక్టర్ బ్యూరో విభాగానికి చెందిన ఇన్స్పెక్టర్ ఎల్. సామ్యానాయక్ అన్నారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ యాంటీ నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో ఆధ్వర్యంలో విద్యార్థులకు గంజాయి, డ్రగ్స్, మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్ధాలపై అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలతో కలిగే దుష్పరిణామాలపై ముద్రించిన గోడ పత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉన్నతులుగా తీర్చిదిద్దాలనే మీ తల్లిదండ్రుల ఆశయాలను నీరుగార్చే ప్రయత్నాలు చేసి ఉత్తమమైన భవిష్యత్తును చీకటిమయం చేసుకోవద్దని సూచించారు. డ్రగ్స్ నిర్మూలన కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై భావితరాల వారికి మంచి భవిష్యత్తును అందించాలన్నారు. యువత, విద్యార్థులు మత్తు పదార్థాలు, గంజాయికి దూరంగా ఉంటూ భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో ఉండాలని సూచించారు. ఎక్కడైనా గంజాయి, మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణాకు సంబంధించి ఆనవాళ్లు ఉన్నా డయల్ 1098కు గానీ, స్థానిక పోలీసులకు సమాచారం అందిస్తే తగిన బహుమతి అందిస్తామన్నారు. వారి వివరాలను సైతం గోప్యం గానే ఉంచుతామని వివరించారు. ఈకార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు లుకేందర్ రెడ్డి, కానిస్టేబుల్స్ నరహరి గౌడ్, స్వామి, ఉపాధ్యా యులు యుగేందర్ రెడ్డి, యశోదర, విజయలక్ష్మి, కైలాష్, యాదగిరి రెడ్డి, లచ్చిరెడ్డి, సిబ్బంది పంతంగి వేంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# వేణుగోపాల స్వామి సేవలో సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి దంపతులు


*చిట్యాల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :*



చిట్యాల పట్టణానికి చెందిన సీనియర్ సివిల్ జడ్జి, రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికారి పొన్న శ్రీదేవి దంపతులు నార్కట్ పల్లి మండలం గోపలాయపల్లిలోని శ్రీవారిజాల వేణుగోపాల స్వామిని శుక్రవారం దర్శించుకున్నారు. జడ్జి దంపతులు ఆలయ రాజగోపురం వద్దకు చేరుకోగానే ఆలయ అర్చకులు, వేదపండితులు, అధికారులు మంగళ వాయిద్యాలు, మంత్రోచ్ఛరణల నడుమ పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈసందర్భంగా జడ్జి తన భర్త కేమ రామకిషన్ తో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు జడ్జి దంపతులను శేషవస్త్రాలతో సన్మానించారు. స్వామివారి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదం అందజేశారు. అనంతరం ఆలయ చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డితో కలిసి జడ్జి దంపతులు పల్లకి సేవలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో చిట్యాల కనకదుర్గ దేవాలయ కమిటీ డైరెక్టర్ గంజి వెంకటేశం, సీనియర్ జర్నలిస్టు యేళ్ళ వెంకన్న పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివచరణ్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా జక్కిడి శివచరణ్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈసందర్భంగా హైదరాబాద్ లోని గాంధీ భవన్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన పదవీ ప్రమాణ స్వీకారం చేసి, సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన నకిరేకల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఏనుగు రఘుమారెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు అరూరి శ్రీశైలం ప్రజాపతి పాల్గొని శివచరణ్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.




# బడులకు చేయూత.. అభినందనీయం

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :*



ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల సాకారం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. చిట్యాల మండలంలోని ఏపూర్ మండల పరిషత్ ప్రాథమిక, గుండ్రాంపల్లి, వెలిమినేడు, ఏపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు హైదరాబాద్ కు చెందిన దాస్ సేవా సమితి ఆధ్వర్యంలో మైక్ సెట్, ప్రింటర్స్, కంప్యూటర్ ను శుక్రవారం వితరణ చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యం పెంపునకు ప్రభుత్వ ఉపాధ్యాయుల చొరవతో దాతలు మైక్ సెట్, ప్రింటర్స్, కంప్యూటర్ అందించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏ. వెంకట్ రెడ్డి, వై. నర్సిరెడ్డి, ఖైజర్ సబీహా, గరిషె అంజయ్య ఉన్నారు.

# ఉత్సవాలను విజయవంతం చేయాలి

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*



మండలంలోని చిన్ననారాయణపురం గ్రామంలో స్వయంభువుగా వెలిసిన శ్రీ ముద్దశంభు లింగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్న నేపథ్యంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపాశీస్సులను పొందాలని కోరారు ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు.శుక్రవారం ఉత్సవాలకు సంబంధించిన గోడ పత్రికను ఆలయ ఆవరణలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన ప్రధాన అర్చకులు సైదాచారి.అభివృద్ధి కమిటీ సభ్యులు సిగ విష్ణు గౌడ్, కుందూరి మోహన్ రెడ్డి, వేముల సత్తయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రామలింగయ్య మృతి పట్ల సంతాపం

*నార్కట్‌పల్లి,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*

మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన పిట్టల రామలింగయ్య అనారోగ్యంతో అకాల మరణం చెందారు.శుక్రవారం ఆయన పార్థిహ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు చెర్వుగట్టు మాజి సర్పంచ్ మల్గ బాలకృష్ణ.వారి కుటుంబసభ్యులను పరామర్శించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.ఆయన కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు.



# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు



**నల్గొండ ప్రభాతవార్త ఫిబ్రవరి 14** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ డివిజన్ మహాసభ స్థానిక సుందరయ్య భవనంలో నిర్వహించడం. ఈ డివిజన్ మహాసభకు ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు హాజరై ప్రసంగించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాకముందుకు ఎన్నికల మేనిఫెస్టోలో విద్యార్థులకు ఇస్తానన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ రాష్ట్రంలో 8,350 కోట్లు పెండింగ్లో ఉంటే పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులు ఏ విధంగా ముందుకు పోతాయో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా మరో విద్యా సంవత్సరం ముగియడానికి వస్తున్న గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో నుండి బకాయిల ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఇప్పటివరకు విడుదల చేయకుంటే భవిష్యత్తులో పరీక్షలు ముగియడానికి వస్తున్నాయి. పై చదువులకు పోవాలంటే ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ రాకుండా విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వడం కుదరదని విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని హెచ్చరించారు. భారత విద్యార్థి పేడరేషన్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో మహాసభలు ప్రారంభం అయ్యాయి. భవిష్యత్లో. తెలంగాణ రాష్ట్ర మహాసభలు ఖమ్మం జిల్లాలో జరగబోతున్నాయి. ఈ మహాసభల లో దేశంలో రాష్ట్రంలో పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యావ్యతిరేక విధానాలపై సమగ్రంగా చర్చించి విద్యార్థుల హక్కుల కోసం తెలంగాణ రాష్ట్రంలో ఒక ఛాంపియన్ లాగా ఎస్ఎఫ్ఐ పోరాటం నిర్వహిస్తుందని హెచ్చరించారు . దేశంలో బిజెపి ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడం కోసం కంగనగట్టుకుందని దేశ బడ్జెట్లో విద్యారంగానికి 1, 28650 కోట్ల ఏ విధంగా సరిపోతాయో దేశ ప్రధాని సమాధానం చెప్పాలని డిమాండ్ చేయడం జరిగింది. విద్యారంగంలోకి మతోన్మాద కాషాయకరణ భావజాలను తెప్పించడం కోసం బిజెపి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. భవిష్యత్తులో దేశవ్యాప్తంగా రాష్ట్ర వ్యాప్తంగా సమరశీల పోరాటాలు నిర్వహించడానికి విద్యార్థులందరిని ఏకం చేసి పోరాటాలను ఉధృతం చేసి విద్యార్థులు ప్రధాన హక్కుల సాధనకై ఉద్యమిస్తామని సందర్భంగా తెలియజేయడం జరిగింది. నల్గొండ జిల్లా మహాసభలు ఫిబ్రవరి 19, 20 తేదీలలో నిర్వహించడం జరుగు తుంది ఈ మహాసభల్లో నల్గొండ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యా రంగా సమస్యలను అధ్యయనం చేసి నల్గొండ జిల్లా విద్యారంగ సమగ్ర అభివృద్ధి కోసం భవిష్యత్ కరాచరణ తయారు చేయడం కోసం ఈ మహాసభలు వేదిక కానున్నాయని అన్నారు. భవిష్యత్ లో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా విద్యార్థు లందరి కదిలింది బలమైన పోరాటాలు నిర్వహించాలని పిలుపు నివ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు సలీం, ది।గిగీ నాయకులు దండంపల్లి సత్తయ్య, అశోక్ రెడ్డి, నలపరాజు సైదులు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు కుంచం, కావ్య, స్పందన సిరి, కిరణ్ సైఫ్, రెహ్మాన్, తదితరులు పాల్గొన్నారు

# కనుకుల జ్యోతి కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

*కట్టంగూర్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*



కట్టంగూరు మండలంలోని పామనగుండ్ల గ్రామంలో నల్లగొండ మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి చెల్లెలు రెండు రోజుల క్రితం మరణించిన కనుకుల జ్యోతి కుటుంబాన్ని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర రోడ్ల, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పరామర్శించారు. అనంతరం జ్యోతి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ సభ్యులు, మాజీ జెడ్పిటిసి సుంకరబోయిన నరసింహయాదవ్, నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మాద లింగస్వామిగౌడ్, కట్టంగూర్, నార్కట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, బత్తుల ఉషయ్య గౌడ్, నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కట్టంగూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెరుకు యాదగిరి, వడ్డే భూపాల్ రెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ చెవుగోని సాయిలు, నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారు కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు రేకల శ్రీనివాస్, ముక్కాముల శేఖర్, కనుకుల వెంకటరెడ్డి, మందడి సత్తిరెడ్డి, కనుకుల ధర్మారెడ్డి, కనుకుల జాన్ రెడ్డి, కొరివి యాదగిరి, బండారు ఆనంద్, బండారు ఎల్లయ్య పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వేముల వీరేశానికి కల్యాణోత్సవ ఆహ్వాన పత్రిక అందజేత

*కట్టంగూర్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన కట్టంగూరులో కొలువైయున్న శ్రీ ఉమా నాగలింగేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 26వ తేదీన జరిగే కళ్యాణ మహోత్సవానికి హాజరు కావాల్సిందేగా కోరుతూ శుక్రవారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేషానికి ఆలయ కమిటీ చైర్మన్ ఎరుకల శ్రీనివాస్ గౌడ్, ఆలయ ప్రధాన అర్చకులు పెండ్యాల శివప్రసాద్ శర్మలు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మాజీ జడ్పిటిసి మాద యాదగిరి, మాజీ ఎంపీపీ రెడ్డిపెల్లి వెంకటమ్మసాగర్, నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు పరమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, ఐతగోని నరసింహ గౌడ్, మరి రాజా రత్నం, రెడ్డిపల్లి వీరస్వామి, బుచ్చాల వెంకన్నగౌడ్, గుండు శేఖర్, సోమగాని రామకృష్ణ గౌడ్, గోషిక అంజన్ కుమార్, పోగుల చంద్రయ్య గౌడ్, మాద సైదులు, ఐతగోని సైదులు గౌడ్, మేడి విజయ్, మద్దెల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులు పూర్తి చేయాలని రాస్తారోకో, ధర్నా

**నార్కట్పల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** గత ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన రోడ్డు విస్తరణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు, ఆరోగ్యపరమైన సమస్యలతో ఆవేదనతో దుమ్ము దులితో ఇబ్బంది పడుతున్నారని తెరాస జిల్లా నాయకులు చిరుమర్తి యాదయ్య ,సిపిఎం మండల కార్యదర్శి చింతపల్లి బయన్న లు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం నార్కట్పల్లి బస్డిపో దగ్గర అఖిల పక్ష కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధర్నా, రాస్తారోకోలో పాల్గొని మాట్లాడుతూ కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో వ్యవహరించి కరెంటు స్తంభాలు కూడా తొలగించకుండా నిలిపివేశారని ఆరోపించారు. సిపిఐ, బిజెపి, టిడిపి నాయకులు వెంపటి శీను, మేడబోయిన శ్రీనివాస్, చింత లక్ష్మణ్లు మాట్లాడుతూ రోడ్డు సమస్యను వెంటనే పరిష్కరించాలని, దుకాణదారులు పాదాచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆందోళనలకు ప్రజలు, స్వచ్ఛందంగా వ్యాపారస్తులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో దుబ్బాక శ్రీధర్, మాజీ సర్పంచ్ మల్లెబోయిన సైదులు, టిఆర్ఎస్ నాయకులు దోసపాటి విష్ణు, పుల్లెంల వెంకట్ ,సిపిఎం నాయకులు ఆమనగంటి ఐలయ్య, కొప్పు శ్రవణ్ ,మిర్యాల రాములు, బిజెపి నాయకులు పాల్వాయి భాస్కరరావు , మునుకుంట్ల గణేష్ ,నడింపల్లి శ్రావణ్, టిడిపి నాయకులు లింగాల యాదయ్య ,చెన్నారపు సత్తయ్య, బొబ్బలి మల్లేష్, అల్లే పరమేష్, కంభంపాటి రాములు, వడ్డేపల్లి నాగరాజు, మంద రవి తదితరులు పాల్గొన్నారు




## నల్లగొండ వార్త

# విద్యార్థినిలు అనారోగ్యం పాలు కాకుండా కేజీబీవీ ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి 14*



శుక్రవారం నల్గొండ జిల్లా శాలిగౌరారం కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మిఖంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె వంటగదిని, డ్రైనేజీ ప్రాంతాన్ని పరిశీలించగా అవి రెండు అపరిశుభ్రంగా ఉండుట పై అసహనం వ్యక్తం చేస్తూ ఎప్పటికప్పుడు వంటగదిని, మురుగునీరు ప్రవహించే ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థినీలతో ముఖాముఖి మాట్లాడి వారికి అందిస్తున్న భోజనం, విద్య తదితర విషయాలపై అడిగి తెలుసుకున్నారు కేజీబీవీ పాఠశాలలో కోతుల బెడద ఉందని ,తమకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని విద్యార్థినిలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా తక్షణమే తన నిధుల ద్వారా సోలార్ పెన్సింగ్ ఏర్పాటు చేయిస్తానని జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలో ఉన్న శాలిగౌరారం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రం సేవల పట్ల జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు



# రోడ్డు ప్రమాదాల నివారణకు మిషన్ ఆర్ఆర్ఆర్

**నార్కట్పల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** రోడ్డు ప్రమాదాల నివారణకు నల్లగొండ జిల్లా పోలీస్ వారివే నిర్వహించే మిషన్ ఆర్ఆర్ఆర్లో భాగంగా శుక్రవారం నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకునార్కేట్పల్లి మండలం ఎ.పి. లింగోటంలో నార్కేట్పల్లి ఎస్సై డి.క్రాంతి కుమార్ అద్వర్యంలో రోడ్ భద్రత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా జాతీయ రహదారి 65కి ఇరువైపుల గ్రామము ఉన్నందున ప్రతి ఒక్కరు రోడ్ దాటే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, డ్రైవింగ్ చేయువారు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయరాదని, అతి వేగంగా, వాహనాలను ఓవర్టేక్ చేయరాదని, రాంగ్ రూట్లో డ్రైవ్ చేయరాదని, మైనర్లకి వాహనాలు ఇవ్వరాదని ప్రతిఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తద్వారా రోడ్ ప్రమాదాలని నివారించాలని కోరారు.



# రక్తదానం మరొకరికి ప్రాణదానం

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

*భువనగిరి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :*



రక్త దానం మరొకరికి ప్రాణ దానం అని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిర్వహించిన రక్త దాన శిబిరానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎంతోమంది ఆర్గాన్స్ ఇచ్చుటకు సంబంధించిన సరైన అవగాహన లేకపోవడంపై చాలామంది మరణించడం జరిగిందన్నా రు. ఈ మధ్యకాలం చాలా మందిలో అవగాహన వచ్చి రక్తదానం చేయడానికి ఎంతోమంది ముందుకొస్తున్నారన్నా రు. ఈ సందర్భంగా రక్త దానం చేసే వారు ఎన్ని సార్లు రక్త దానం చేశారని జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. డిసిహెచ్ఎస్ రాజారం , చిన్న నాయక్ ఒక మంచి చొరవతో వైద్యులు బిజీగా ఉన్నపటికీ రక్తదానం చేస్తున్నారని , ఈరోజు ప్రత్యేకంగా డాక్టర్లు డాక్టర్ల కుటుంబాలు, ఫారా మెడికల్ సిబ్బంది, వైదు ్యలు, వైద్య సిబ్బంది రక్త దానం చేయడం మంచి కార్యక్రమని అన్నారు. డి సి హెచ్ ఎస్ రాజారామ్ ఇది ఒక మంచి అవకాశంగా తీసుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో మంచి వైద్యం, రూపు రేఖలు మార్చేందుకు ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారని, దానికి అనుగుణంగా జిల్లా కలెక్టర్ గా నా సహాయ సహకారాలు అందిస్తానని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రక్తదానం చేసినటువంటి ప్రతి ఒక్కరికి జిల్లా కలెక్టర్ అభినందనలు తెలుపుతూ ఇలాంటి సామాజిక సేవ కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాల నికోరారు. ఆస్పత్రిలో బ్లడ్ షార్ట్ ఏజ్ ఉన్నందున త్వరలో పెద్ద ఎత్తున ఒక మెగా క్యాంప్ రక్తదానం శిబిరం నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ రాజారం, చిన్న నాయక్ , వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# షీ టీమ్స్ సైబర్ నేరాలపై అవగాహన

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*




సూర్యాపేట షీ టీమ్స్ మహిళా ఎస్. ఐ నీలిమ పట్టణం లోని ఎస్ వి ఇంజనీరింగ్ కాలేజీ లో షీ టీమ్స్, డ్రగ్స్, సైబర్ నేరాలపైన పోలీసు కళాభృందంతో విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. షీ టీమ్స్ మహిళ ఎస్సై నీలిమ మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ అధ్వర్యంలో షీ టీమ్స్, సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే.. వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వండి మీయొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు. మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. పుట్టిన తేదీలను, ఫోన్ నెంబర్లను పాస్వర్డ్ గా పెట్టుకోవద్దు అని సూచించారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డ్లు పెట్టుకోవాలని అన్నారు అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నందు ఎస్ విఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్ మరియు బోధన సిబ్బంది, మహిళా సాధికారత జిల్లా కోఆర్డినేటర్ చైతన్య, షీ టీమ్స్ ఏఎస్ ఐ సాలయ్య, పోలీస్ కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, సభ్యులు గోపయ్య, నాగార్జున, మరియు ఉపాధ్యాయునిలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# దిక్కుమొక్కు లేని సర్కారు ఆదేశాలు

**-గెజిట్‌లో నోటిఫై అయ్యి ఆరేండ్లు అయిన మారని రికార్డులు**

**-గుండాల ప్రజానీకానికి తప్పని తిప్పలు**

*గుండాల, ప్రభాతవార్త :*



CIVIL SUPPLIES - APPLICAT

Application Details

Head of the Household Details

| | |
|---|---|
| Application Number*: | FSC022503066420 |
| Name of Head of the Family*: | |
| Gender*: | Male |
| Religion*: | Select |

Residence Address

| | |
|---|---|
| Door No*: | |
| District*: | Janagaon |
| Pincode: | |

అనేక ఉద్యమ పోరాటాల ఫలితంగా గుండాల మండలాన్ని తిరిగి జనగామ జిల్లా నుంచి యాదాద్రి భువనగిరి జిల్లాలో విలీనం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన దిక్కుమొక్కు లేకుండా పోయింది. అందుకు నిలువెత్తు నిదర్శనం ఫిబ్రవరి 23, 2019న జీవోఎంఎస్ నెం. 20. ఇదిలా ఉండగా జిల్లాలో పునర్విభజనలో భాగంగా గుండాల మండలాన్ని జనగామ జిల్లాలో కలుపుతూ గత ప్రభుత్వాలు ఆదేశాలు జారీ చేయడంతో అక్టోబర్ 16, 2016న అదికారికంగా గుండాల మండలం జనగామ జిల్లాలో విలీనం అయ్యింది. దీంతో గుండాల ప్రజానీకం పరిపాలన సౌలభ్యం తమకు యాదాద్రి భువనగిరి జిల్లానే ఆమోద్యయోగ్యంగా ఉంటుందని జెండాలను, ఎజెండాలను పక్కన పెట్టి పార్టీల తారతమ్యం లేకుండా అఖిలపక్షాల నేతలు ఒక ఉద్యమ పోరాటానికి శ్రీకారం చుట్టారు. మూడేండ్ల పోరాటం తరువాత 2019 అసెంబ్లీ ఎన్నికలకు ముందు యాదగిరిగుట్టలో ఎన్నికల ప్రచారంలోకి వచ్చిన సందర్భంగా యాదాద్రి జిల్లాలో తిరిగి గుండాల మండలాన్ని చేర్చడం జరుగుతుందని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టమైన హామీని ఇచ్చారు. దీంతో గుండాల మండల ప్రజానీకం కొంత ఊపిరి పీల్చుకోవడంతో పాటు తిరిగి బీఆర్ఎస్‌కు పట్టం కట్టారు. అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే గుండాల మండలంలో తిరిగి యాదాద్రి జిల్లాలో విలీనం చేస్తూ ఫిబ్రవరి 23, 2019న జీవోఎంఎస్ నెంబర్ 20 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. ఆరేండ్లు గడిచిపోతున్నా నేటికి సివిల్‌సప్లై శాఖ జనగామ జిల్లాలోనే కొనసాగుతున్నట్లు స్పష్టత కనిపిస్తుండడంతో గుండాల ప్రజానీకం తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆరు గ్యారెంటీ స్కీమ్‌ల అమలులో భాగంగా నూతన రేషన్‌కార్డుల జారీకి మీ సేవా కేంద్రాల ద్వారా అర్హులైన లబ్ధిదారులు ధరఖాస్తులు చేసుకోవాలంటూ ఇటీవల ఉత్తర్వులు వెలువడ్డాయి. రేషన్‌కార్డు లేని నిరుపేదల లబ్ధిదారులు మీ సేవా కేంద్రాలకు వెళ్ళి ధరఖాస్తులు చేసుకుంటూ ప్రస్తుతం గుండాల మండలం జనగామ జిల్లాలోనే దర్శనమిస్తుండడంతో తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. ఆరేండ్లు గడిచిపోతున్నా అధికారిక వెబ్‌సైట్‌లో గుండాల మండలం జనగామ జిల్లాలోనే ప్రత్యక్షమవుతుండడంతో ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడంలో అధికార యంత్రాంగం ఘోర వైఫల్యం చెందిందన్న విమర్శలు గుట్టగట్టుకోగా తప్పడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుండాల మండలాన్ని అధికారికంగా జనగామ జిల్లా నుంచి యాదాద్రి జిల్లాలో విలీనం చేస్తూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిన ఆదేశాల మేరకు తక్షణమే ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్‌లలో గుండాల మండలం డిస్‌ప్లే అయ్యేటట్లు ఏ మేరకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

# మట్టపల్లి హుండీ ఆదాయం లెక్కింపు.

*మఠంపల్లి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి హుండీ ఆదాయం శుక్రవారం లెక్కించారు హుండీ లెక్కింపు పర్యవేక్షణ అధికారిగా దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ కె భాస్కర్ ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లి రావు విజయకుమార్ ఆలయ కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్ పర్యవేక్షణలో లెక్కింపు జరిగింది 22112024 నుండి13022025 వరకు వివిధ హుండీల ద్వారా13 లక్షల 8 వేల802 రూపాయలు భక్తులు కానుకల ద్వారా స్వామి వారికి సమర్పించినట్లు వారు తెలిపారు ఇట్టి హుండీ లెక్కింపు కార్యక్రమంలో శ్రీ సాయి సేవ సంఘం వారు 60 మంది సభ్యులు ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు



# పోలింగ్ కేంద్రాల జాబితా సిద్ధం చేయాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్**

*భువనగిరి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:*



జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాల జాబితాలను అన్ని ప్రభుత్వ కార్యాలయంలో నోటీసు బోర్డులపై ప్రదర్శించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే .గంగాధర్ అధికారులను ఆదేశించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శుక్రవారం తన ఛాంబర్ లోజడ్పిటిసి ,ఎంపిటిసి ఎన్నికలపై జెడ్పి సీఈవో శోభారాణితో కలిసి ఎంపీడీవోలతో సమీక్ష నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల జాబితాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. జిల్లాలో 178 ఎంపీటీసీ స్థానాలు, 17 జడ్పిటిసి స్థానాల కోసం 997 కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు సక్రమంగా ఉన్నాయే లేవా అని కూడా పరిశీలించి నివేదిక ఇవ్వాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశం జిల్లాలోని ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# పెద్దగట్టు జాతరకు ప్రత్యేక బస్సులు

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*



తెలంగాణ రాష్ట్రంలో రెండేండ్లకు ఒకసారి జరిగే రెండవ అతిపెద్ద జాతరైన దురాజ్ పల్లి పెద్దగట్టు లింగమంతుల స్వామి వారి జాతరకు భక్తుల సౌకర్యార్థం సూర్యాపేట డిపో నుండి 60 ప్రత్యేక బస్సులు నడుపనున్నట్లు టీజీఎస్ఆర్టీసీ నల్లగొండ రీజినల్ మేనేజర్ కె. జానిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దురాజ్ పల్లి పెద్దగట్టు జాతర ఈ నెల 16న తెల్లవారుజామున ప్రారంభమై ఈ నెల 20 వరకు జాతర కొనసాగనుందని తెలిపారు. లింగమంతుల స్వామి వారి జాతరకు వివిధ రాష్ట్రాల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు వస్తారని తెలిపారు. సూర్యాపేట నుండి పెద్దగట్టు జాతరకు బస్సు టికెట్ ధర పెద్దలకు రూ. 40, పిల్లలకు రూ. 20 అని తెలిపారు. జాతరకు టీజీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి భక్తులను సురక్షిత ప్రాంతాలకు చేర్చడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సురక్షితం, సుఖవంతమని అన్నారు.

# గ్రంథాలయానికి నూతన భవనాన్ని నిర్మించాలి

*నేరేడుచర్ల, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాలిటీ లోసుమారు 45 సంవత్సరాల క్రితం నిర్మించిన గ్రంథాలయ భవనం శిధిలావస్థకు చేరి పాఠకులకు తీవ్రఅసౌకర్యంగా ఉన్నందున నూతన గ్రంథాలయ భవనాన్ని నిర్మించాలని పెంచికల్ దిన్న మాజీ సర్పంచ్, సామాజిక కార్యకర్త సుంకర క్రాంతికుమార్ డిమాండ్ చేశారు. ఆయనశుక్రవారం గ్రంథాలయాన్ని పరిశీలించిన సందర్భంగా మాట్లాడుతూ. నిరుద్యోగులకు, పాఠకులకు దేవాలయాలుగా విరాజిల్లుతున్న ఈ గ్రంథాలయం ప్రస్తుతం నిరుద్యోగ యువతకు ఉపయోగం లేకుండా పోతుందన్నారు. దీంతో నేరేడుచర్ల. పాలకవీడు మండలాలకు చెందిన యువత మిర్యాలగూడ, హుజూర్ నగర్ గ్రంథాలయాలకు రోజు వెళ్లి చదువుకొని రావాలిసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు గత ప్రభుత్వం నూతన భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసినా నేటికి టెండర్ల ప్రక్రియ పూర్తి కాకపోవడంతో పాఠకుల ఇబ్బందులు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు , రాజకీయ నాయకులు స్పందించి వెంటనే నూతన భవననిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు జింకల బాస్కర్, కాసాని నాగరాజు, నవీన్, మన్సూర్, వంశీ, నవ్య తదితరులు పాల్గొన్నారు



## శ్రీ నరసింహస్వామి ఆశీర్వాదం ప్రజలందరి పై ఉండాలి



ప్రభాతవార్త శ్రీ నరసింహస్వామి ఆశీర్వాదం ప్రజలందరిపై ఉండాలని పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. మండలంలోని దేవునిపల్లి కొద్దరుపాక గ్రామంలోని శ్రీ నంబులద్రీ లక్ష్మీనరసింహ స్వామి ని శుక్రవారం పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సాయిరి మహేందర్, శ్రీ గిరి శ్రీనివాస్, వేగోళం అబ్బయ్య, కందునూరి ప్రకాష్ , పన్నాల రాములు, కుమార్ కిషోర్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా లో అంతరాయం

జూలపల్లి,ప్రభాతవార్త:

రేపు అనగా 15022025 శనివారం రోజున ఉదయం 09:00 గం"ల నుండి 10:30గం"ల వరకు జూలపల్లి,కాచాపూర్ విద్యుత్ ఉప కేంద్రాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును.విద్యుత్ ఉపకేంద్రంల మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ ఉప కేంద్రము పరిదిలో విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ శాఖ ఏఈ పి.హరీష్ తెలిపారు.

## ఘనంగా ప్రారంభమైన శతచండీ మహాయాగం

### పూజల్లో పాల్గొన్న మాజీ మంత్రి కొప్పుల దంపతులు

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని జవహర్‌నగర్‌లోని శ్రీశ్రీశ్రీ జయదుర్గా, కనకదుర్గా దేవి దేవాలయంలో శతచండీ మహాయాగం ఘనంగా ప్రారంభం అయ్యింది. దుద్దిళ్ల మనోహర్ అవధాని ఆధ్వర్యంలో శ్రీరాంభట్ల శివ శర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా ఈ యాగం నిర్వహిస్తున్నారు. ఈ నెల 14 నుంచి 19 వరకు శతచండీ మహాయాగం పూజా కార్యక్రమాలు జరుగనున్నాయి. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ స్నేహలత దంపతులు ఈ పూజల్లో పాల్గొన్నారు. మొదటి రోజు శుక్రవారం ఉదయం విఘ్నేశ్వర పూజా స్వస్తి పుణ్యాహవచనం మంటపరాధన, చండి రుద్ర హోమాలు, సామూహిక లక్ష కుంకుమార్చన, మధ్యాహ్నం చండీ రుద్ర హోమాలు, సాయంత్రం ప్రదోష పూజా మహాహారతి, మంత్ర పుష్ప పూజా కార్యక్రమాలను చేపట్టి, భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు. ఈ పూజల్లో మాజీ మంత్రితోపాటు నాయకులు డాక్టర్ పెంట రాజేష్, కోడి రామకృష్ణ, సట్టు శ్రీనివాస్, కొరె ఓదెలు, శంకర్ తదితరులున్నారు.

## డిసిసిబి పాక్స్ పదవీకాలం పొడిగింపు

ప్రభాత వార్త ఎలిగేడు

తెలంగాణ రాష్ట్రంలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు డిసిసిబి ప్రాథమిక వ్యవసాయ సంఘాల పాక్స్ పాలకవర్గాల పదవీ కాలాన్ని ఆరు నెలలు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది

# పెరిగిన పెన్షన్లను వెంటనే అమలు పరచాలి

### సిఎంపిఎఫ్ కమిషనర్ టిబిజికెఎస్ వినతి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



11వ వేజ్ బోర్డు కాలంలో పదవీ విరమణ పొందిన కార్మికులకు వెంటనే పెరిగిన పెన్షన్‌ను అమలు పరచాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికెఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి, ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సిఎంపిఎఫ్ కమిషనర్‌ను శుక్రవారం వారు కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. జులై 2021 సరైన కాలంలో అమలు కాకపోవడం వలన దాదాపు 3వేల మందికి వేజ్ బోర్డు కాలంలో పెరిగిన జీతానికి అనుగుణంగా పెన్షన్ పెరగకపోవడం వల్ల రిటైర్డ్ కార్మిక కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నాయని తెలిపారు. వెంటనే పెరిగిన పెన్షన్ అమలుపరవాలని, వారికి రావలసిన 44 నెలల ఏరియర్స్‌ని కూడా చెల్లించాలని డిమాండ్ చేశారు. దీని వల్ల ఒక్కొక్క కార్మికునికి 3 నుంచి 6వేల పెన్షన్ పెరగడమే కాకుండా 1.20 నుంచి 2.30 లక్షల వరకు ఏరియర్స్ వచ్చే అవకాశం ఉందని, ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్న కుటుంబాలకు ఎంతో ఉపశమనాన్ని గురవుతారని, వెంటనే తగు ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. త్వరలోనే పెరిగిన పెన్షన్ అమలుపరిచే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ సంయుక్త కార్యదర్శి బేతి చంద్రయ్య, నరేష్, శంకర్ తదితరులున్నారు.

## రాజవీరు కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

ఓదెల ప్రభాతవార్త.



ఓదెల మండలం వార్త విలేఖరి చెరుకు శంకరయ్య తండ్రి రాజవీరు ఇటీవల మరణించగా వారి దశదినకర్మకు హాజరై వారి ఫోటోకి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, కోటంచ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ చైర్మన్ ముల్కనూర్ భిక్షపతి, పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి కందుల సదాశివ్, మాజీ ఎంపిటిసిలు బోడకుంట చిన్నస్వామి, బోడకుంట శంకర్, మాజీ సర్పంచ్ గుండేటి మధు యాదవ్,నరేష్, సునీల్ ,కుమార్ వారితో విలేకర్ శంకరయ్య, క్లాస్మేట్స్ తోపాటు వివిధ పార్టీల నాయకులు నాగపురి రవి రామునేని శంకరయ్య, నాయకులు బోడకుంట రాజన్న, బండారి కుమారస్వామి, రాచర్ల రాజేశం, చింతం వెంకటస్వామి, దప్పు మహేష్ మరియు ప్రెస్ మిత్రులు డి రమేష్, దేవేందర్ రెడ్డి,అక్కల నారాయణ, ఎలిగేడు భాస్కర్, మూడెత్తుల శ్రీనివాస్, రాజు ఇరుకుల వీరేశం, రామినేని మృత్యుంజయ్ పని సుదర్శన్ ఇతర విలేకరుల తోపాటు వివిధ పార్టీల నాయకులు వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా చెరకు రాజవీరు సంస్మరణ సభ

ఓదెల ప్రభాతవార్త.



ఇద్దరికీ వెలుగులు ప్రసాదించిన నేత్రదాత చెరుకు రాజవీరు సంస్మరణ సభ వారి స్వగృహం ఓదెలలో శుక్రవారం సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మెరుగు భీష్మచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అవయవ దానాలపై అవగాహన కల్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రశంస పత్రం అందజేసినారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నేత్రదానం చేయడం వలన కొందరి జీవితాల్లో వెలుగులు ప్రసాదించవచ్చని నేత్ర దానానికి సహకరించిన సూత్రాల శ్రీనివాస్, చెరుకు సదయ్య, చెరుకు సదానందం, చెరుకు తిరుపతి, సూత్రాల స్వామి లతోపాటు కొడుకులు వార్త విలేకర్ చెరుకు శంకరయ్య, శ్రీనివాస్ మహేష్ వీరస్వామి పృథ్వీ రాజులు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మెరుగు భీష్మచారి, సిపిఐ పార్టీ గ్రామ కార్యదర్శి సూత్రాల స్వామి, చెరుకు రాజు, సదయ్య, సదానందం, చెరుకు తిరుపతి, అవుదుర్తి లక్ష్మయ్య, అవదుర్తి ర్యాకిషన్, పాల్గొన్నారు అదేవిధంగా ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుటుంబ సభ్యులు భార్య లక్ష్మి, కుమారులు కోడండ్లు శంకరయ్య పద్మ, శ్రీనివాస్ కవిత, మహేష్ రాధిక, వీరాస్వామి స్వప్న, పృథ్వీరాజ్ మాధవి మరియు కూతుర్లు అల్లుండ్లు సుజాత శ్రీనివాస్, రాజేశ్వరి సదయ్య,రజితరాజేష్ సహకరించిన బంధు మిత్రులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ప్రధాన సలహాదారులు నూక రమేష్,ప్రచార కార్యదర్శి వాసు లు ధన్యవాదాలు తెలిపినారు అనంతరం చెరుకు రాజవీరు మాజీ ఎంపిటిసి బోడకుంట చిన్నస్వామి,సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కోడం స్వామి పాత్రికేయ మిత్రులు తదితల నాయకులు పాల్గొన్నారు

## సతీష్ కు లక్ష రూపాయలు ఎల్ ఓ సీ అంద చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణ 14వ వార్డుకు చెందిన సుద్దాల సతీష్ అనారోగ్యంతో బాధపడుతూ శస్త్ర చికిత్స చేసుకునే ఆర్థిక స్తోమత లేక బాధపడుతూ ఉండగా స్థానిక నాయకులు కూతురు శేఖర్ విషయాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 1 లక్ష రూపాయల విలువగల ఎల్ ఓ సి మంజూరు చేసి జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్ లో సుద్దాల సతీష్ కు అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారు. ఈ కార్యక్రమంలో పాలేపు రాజేంద్ర ప్రసాద్,కూతురు శేఖర్,సుద్దాల గంగాధర్,ఏనుగుల రాజేందర్,ప్రవీణ్ రావు,రంగు మహేష్,క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడ్డ వ్యక్తికి నాలుగు రోజుల జైలు శిక్ష...

. జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి పోలీస్ వారు చిలువకోడూరు గ్రామ శివారులో 2024 సంవత్సరం డిసెంబర్ 28న వాహనాల తనిఖీ చేస్తుండగా లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ఆకుల తిరుపతి తండ్రి హన్మంతు అనునతడు మద్యం సేవించి వాహనం నడుపుతుండగా , అతనికి గొల్లపల్లి పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించగా 550 ఎం జి/120 ఎం ఎల్ రీడింగ్ రావడంతో, మద్యం తాగి వాహనం నడుపుతున్నట్టు తెలియడంతో, తిరుపతిని శుక్రవారంకోర్టులో హాజరుపరచగా కరుణాకర్, స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్, జగిత్యాల గారు నాలుగు రోజుల జైలు శిక్ష విధించడం అయినది. కావున ఎవరైనా మద్యం తాగి వాహనాన్ని నడిపినట్లు అయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడును అని గొల్లపల్లి పోలీసు తెలియజేసినారు.

## రైతు కుటుంబ సభ్యులను పరామర్శించిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత.

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త.

జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామంలో ఆదె మోహన్ అనే రైతుకు చెందిన పశువుల కొట్టం అగ్ని ప్రమాదానికి గురై కొట్టం లో ఉన్న ఆవు మరియు గడ్డి పూర్తిగా దగ్ధం కాగా సంఘటన స్థలాన్ని స్థానిక నాయకులతో కలిసి పరిశీలించి రైతు కుటుంబ సభ్యులను పరామర్శించిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా వచ్చే నష్ట పరిహారాన్ని రైతు కుటుంబానికి తొందరగా అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ

## రాజకీయ ప్రయోజనాలే లక్ష్యంగా కేంద్ర బడ్జెట్

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*

కే oద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదల జేబులు కొట్టి పెద్దలకు లబ్ది చేకూరుస్తూ సొంత రాజకీయ ప్రయోజనాలకు పెద్దపీట వేసిన విధంగా ఉందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లోని సిపిఎం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వారి స్వలాభాల కోసం, పార్టీ ప్రయోజనాల కోసం మాత్రమే పాలన సాగిస్తూ, దేశ ప్రజల మ ద్య వర్గవిభేధాలు సృష్టిస్తూ మత విద్వేషాలు రెచ్చగొడుతూ ముందుకు వెళుతున్నారన్నారు. బీహార్, ఢిల్లీ వంటి రాష్ట్రాలకు అధిక నిధులు కేటాయించి వారి రాజ కీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు ఈ బడ్జెట్ ద్వారా ప్రయత్నించారన్నారు. దేశానికి వెన్నెముక అయిన వ్యవసాయ రంగానికి బడ్జెట్‌లో గతం కంటే నిధుల కేటాయింపు తగ్గించి రైతాంగాన్ని నిర్లక్ష్యం చేశారన్నారు. పేదల కడుపు నింపేందుకు ఉపయోగపడే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సైతం నిధుల కేటాయింపు తగ్గించారని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ కూలీలు ఎంతో మంది జాబ్ కార్డులు కావాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా బడ్జెట్ రూపొందించడం దారుణమన్నారు. కార్మిక రంగాన్ని కూడా నిర్లక్ష్యం చేస్తూ అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న 24 చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లుగా విభజించి 12గం.ల పని విధానాన్ని నిర్బంధంగా అమలు చేస్తున్నారన్నారు. 77ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఇంకా 80 కోట్ల మంది ప్రజలు 5 కేజీల ప్రభుత్వం బియ్యం అందుకుంటున్నారని లెక్కలు



చెప్పడం ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. దేశ ప్రజలు ఎవరికి వారుగా స్వతంత్రంగా జీవనం సాగిం చేందుకు కావలసిన వనరులను ఏర్పాటు చేయాల్సి న పాలకులు సంక్షేమ పథకాలను ఎరగా వేస్తూ సోమరిపోతులుగా తయారు చేయడం దారుణం అన్నారు. మణి పూర్ రాష్ట్రంలో మంట పెట్టి రాష్ట్రంలో అల్లకల్లోలం జరుగుతుంటే నేటి వరకు ఒక్కసారి కూడా ప్రధానమంత్రి ఆ రాష్ట్రంలో పర్యటించకుండా వారి పార్టీ ప్రయోజ నాల కోసం రాష్ట్రపతి పాలన విధించారని విమర్శించారు. రాష్ట్రంలో బిసి రిజర్వేషన్లను, ఏబిసిడి వర్గీకరణ విషయంలో కేవలం శాసనసభలో చర్చ మాత్రమే జర పకుండా అఖిలపక్షాన్ని పిలిచి సమావేశం నిర్వహించి అభిప్రాయాలు తెలుసుకొని ప్రజాస్వామికంగా ముందుకు వెళ్లాలని కోరారు. సాధ్యమైనంత త్వరలో బిసి వర్గీ కరణ విషయాలను పరిష్కరించి స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార ్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు, జిల్లా కమిటి సభ్యులు పల్లె వెంకటరెడ్డి,దుగ్గి బ్రహ్మం ,మండల కార్యదర్శి పి.హుస్సేన్,వట్టెపు సైదులు,నాయకులు జక్కుల వెంకటేశ్వర్లు,మురళి,వెంకట నారాయణ, వెంకన్న,వీ రమల్లు,శంభయ్య,సైదా,మీరా,బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## మాజీఎమ్మెల్యే కు జాతర ఆహ్వానపత్రిక అందజేత

*హుజూర్‌నగర్ రూరల్,ఫిబ్రవరి14,ప్రభాతవార*



_:మండలంలోని అమరవరం లో ఈ నెల16 నుంచి జరగనున్న శ్రీ లింగమంతుల స్వామి గంగమ్మ జాతర లో పాల్గొనాలని హుజూర్‌నగర్ మాజీఎమ్మెల్యే,బీజేపీ రాష్ట్రనాయకులు శానంపూడి సైదిరెడ్డి ని దేవాలయకమిటీ సభ్యులు కోరారు.శుక్రవారం పట్టణంలోని ఆయన నివాసం లో కలిసి ఆహ్వానపత్రిక అందజేసారు.ఈ కార్యక్రమంలో ఆలయఅభివృద్ధి కమిటీ చైర్మన్ మద్దుల కృష్ణయాదవ్, వైస్‌చైర్మన్ పిన్నెబోయిన రమేష్‌యాదవ్, కోశాధికారి కలకుంట్లనాగరాజు,బీజేపీ మండలఅధ్యక్షుడు నారపరెడ్డి ,కమిటీసభ్యులుపాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ కేంద్ర ప్రారంభం

*నేరేడుచర్ల ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*


నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దాసారం గ్రామంలో ఏర్పాటుచేసి నఉచితకుట్టు శిక్షణ కేంద్రాన్ని శుక్రవారం లయన్స్ క్లబ్ అధ్యక్షులు జీలకర్ర రామస్వామి క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డిలు ప్రారంభించారు, ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ దాసారం గ్రామంలో పేద మహిళలకు ఉపాధి కల్పన కోసం లయన్స్ క్లబ్ కుట్టుశిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు, గ్రామీణ ప్రాంతాలలో మహిళలు మంచి నైపుణ్యాన్ని పొంది న వారికి ఉపాధి కల్పన ఏర్పడుతుందని అన్నారు, ఈ శిక్షణ కేంద్రాన్ని మూడు నెలల పాటు నిర్వహిస్తున్నట్లు ఈ అవకాశాన్ని దాసారం మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు,శిక్షణా కేంద్రానికి క్లబ్ మాజీ జోన్ చైర్మన్ ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి ఒక కుట్టు మిషన్ ను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, పురుషోత్తం రెడ్డి, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, ఉప్పాల లక్ష్మారెడ్డి ట్రైనర్ రహణా సుల్తానా కల్పన ప్రవళిక రమ్య తదితరులు పాల్గొన్నారు

# 16 నుంచి అమరవరంలో లింగమంతుల జాతర

*హుజూర్‌నగర్ రూరల్,ఫిబ్రవరి14,ప్రభాతవార్త:*

సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలం అమరవరంలో యాదవు ల కులదైవమైన శ్రీలింగమంతులగంగాదేవి జాతర ను ఈ నెల 16 నుంచి మూడు రోజులపాటు అంగరంగవైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయఅభివృద్ధి కమిటీ ఛైర్మన్ మద్దుల కృష్ణయాదవ్,వైస్ ఛైర్మన్ పిన్నెబోయిన రమేష్ లు శుక్రవారం తెలిపారు. 200 ఏళ్ల చరిత్ర కలిగిన చిన్న లింగమంతులస్వామి జాతర ప్రతీ రెండేళ్ళకోకసారి నిర్వహించనున్నట్లు చెప్పారు.ఈ జాతర కు మండలం లోని అన్ని గ్రామాలతో పాటు జిల్లాలోని నలుమూలల నుండి సుమారు 50 వేల భక్తులు హాజరవుతారని అంచనా వేసినట్లు వారు పేర్కొన్నారు. అందుకు తగినట్లుగా అన్నీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ఆదివారం సాయంత్రం అమరవరం గ్రామం నుండి యాదవులు గజ్జెలలాగులు ధరించి బేరిచప్పుళ్ళతో కటారిల విన్యాసాలతో,సంప్రదాయ డప్పువాయిద్యాలతో నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా బయలుదేరనున్నట్లు చెప్పారు.భక్తులు బోనాల గంపలతో అర్ధరాత్రి గుట్టపైకి చేరుకొని గుడిచుట్టు ప్రదక్షణలు చేసి మొక్కులు చెల్లించుకొనున్నట్లు తెలిపారు.ప్రదాన దేవతామూర్తులతో పాటు గట్టుపై కొలువై ఉన్న అంకాల వ గ్రామదేవతల ను భక్తులు దర్శించుకొని తమ





మొక్కులను చెల్లించకొనున్నట్లు వివరించారు. సోమవారం బోనాలు సమర్పించి ప్రత్యేక అర్చనలు చేస్తారని చెప్పారు.సంతానం లేని దంపతులు ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేసి పూజలు చేస్తే సంతానసౌభాగ్యం కలుగుతుందని నమ్ముతారని అన్నారు.పౌరసరఫరాల, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతి లు జాతర లో పాల్గొని స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు కమిటీసభ్యులు తెలిపారు.మంగళవారం దేవాలయ ప్రాంగణంలో యాదవుల ఆచారం ప్రకారం లింగమయ్య ఆలయం ఎదుట పన్నెండు రంగులతో చంద్రపట్నం వేసి మేక తో గుడిచుట్టూ ప్రదక్షణ లు చేసి గాపు పట్టుతో మేకను బలి ఇచ్చి బోనం చెల్లించి జాతర ను ముగించనున్నట్లు చెప్పారు. జాతర సందర్భంగా గ్రామీణక్రీడలు,కోలాటప్రదర్శన,సాంస్క ృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తమ సంపదలైన గొర్ల జీవాలను, పాడి పశువులను, తమను అడవి మృగాల బారి నుంచి కాపాడాలని తమ కులదైవంగా పూజించే యాదవులు లింగమంతుల స్వామి ని మొక్కుకుని తమ మొక్కులు తీర్చుకుంటారని వారు చెప్పారు.




## ఘనంగా సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు

*మేళ్లచెరువు ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*




స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీఇష్టకామేశ ్వరి సమేత శ్రీస్వయంభ ్శంభులింగేశ్వరస్వామి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంక టేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంక టేశ్వరస ్వామి ఆలయంలో, ప్రియా నగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో, శ్రీవిజయగణపతి ఆలయంలో శుక్రవారం సందర్భంగా సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు, పంచామృత అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, పల్లకీ సేవలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృ ష్ణమూరి భానుకిరణ్‌శర్మ,నరగిరినాధుని రంగభట్టరాచ ార్యులు,సుదర్శనం ప్రసాదాచ ార్య లు,మోహన కృష్ణమాచ ార్యులు,నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు,జోష్యుల శ్రీరామచంద్రమూర్తి,స్వర్ణ యాజి వెంకటనారాయణ,వామదేవ శివాచార్య, బొర్రా రాజగోపాలం,మారేపల్లి పవన్‌కుమారాచార్యులుతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా గెలిపిస్తే టీచర్ల సమస్యలు పరిష్కరిస్తా

### - ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల గోపాల్‌రెడ్డి

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*



రానున్న టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపిస్తే ఆపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల, అధ్యాపకుల సమస్యల ం పరిష్కరిస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల గోపాల్‌రెడ్డిఅన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో మంది మేధావుల, అధ్యాపక, ఉపాధ్యాయ మిత్రు ల అభ్యర్ధన మేరకు పోటీ చేస్తున్న తనకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని ఆయన కోరారు. ప్రభుత్వాలను ప్రశ్నించే గొంతుకలను చట్ట సభలకు పంపి స్తే సమస్యలను పరిష్కరించుకునే అవకాశం ఉందనేది మేధావి వర్గానికి తెలుసన్నారు. ప్రస్తుతం పోటీలో ఉన్న అభ్యర్థులు గతంలో గెలిచి చేసింది ఏమిటో ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకొని ప్రతి ఒక ్కరు ఓటను విజ్ఞతతో వేయాలని అభ్యర్థించారు. తెలంగాణ జన సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ కోదండరామ్ మద్దతుతో పోటీ చేస్తు న్న తనకు ఉపాధ్యాయ, అధ్యాపక మిత్రులు మద్దతు తెలపాలని కోరారు. ఈ సమావేశంలో హైకోర్టు న్యాయవాదులు సూర ం ప్రభాకర్‌రెడ్డి, తెలంగాణ జన సమితి నియోజకవర్గ ఇంఛార్ ్జ దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి,మేరెడ్డి ఎల్లారెడ్డి,పాల నరేష్‌లు పాల్గొన్నారు.

## లింగమంతులస్వామి జాతరకు ఆహ్వానం

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ మండలంలోని ఈనెల 16 నుంచి 18 వరకు అమరవరంలో నిర్వహించనున్న లింగమంతులస్వామి జాతరకు రావల్సిందిగా దేవాలయ కమిటి సభ్యు లు, బిజెపి నాయకులు, మాజీ ఎమ్మెల్యే, జిల్లా బిజెపి నాయకులు శానంపూడి సైదిరెడ్డిని శుక్రవారం హుజూర్‌నగర్ పట్టణంలో ఆయన నివాసగృహంలో కలిసి ఆ హ్వానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ లింగమంతులస్వామి, గంగమ్మ జాతరలకు మాజీ ఎమ్మెల్యేను ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో జాతర నిర్వహణ కమిటి అండ్ యాదవ సంఘం చైర్మన్ మద్దుల కృష్ణయాదవ్, వైస్ చైర్మన్ పిన్నబోయిన రమేష్ యాదవ్,బిజెపి మండల పార్టీ అ ధ్యక్షులు నారపరెడ్డి,కలకుంట్ల నాగరాజు,ఇతర కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు నిరంతరం ప్రక్రియ

*ఆలేరు ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26 న ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు,నాలుగు సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ అని, అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందుతాయని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. శుక్రవారం పట్టణం లో వై ఎస్ ఎన్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన ఆలేరు మండల కాంగ్రెస్ కార్యకర్తలు విస్తృత స్థాయి సమావేశం లో ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన లో మహాలక్ష్మి, గృహ జ్యోతి, ఉచిత విద్యుత్, 500/ గ్యాస్ సిలిండర్, అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరిస్తూ, స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, ఏ ఎం సీ మార్కెట్



కమిటీ చైర్మన్ అయినాల చైతన్య రెడ్డి,పార్టీ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, మాజి ఎంపీపీ గందమాల అశోక్, ఓ బి సీ మెంబర్ ఎగ్గిడి శ్రీశైలం, వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్, ఆలేటి అనిల్, మల్లెల శ్రీకాంత్, అంగడి ఆంజనేయులు, సుంకరి విక్రమ్, ఫొరల సత్తిష్,ఆకవరం మోహన్ రావు, జహంగీర్, కర్రే అజయ్, వట్టిపల్లి శ్రీనివాస్, పర్శి నరేష్, కలకుంట్ల లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫణిగిరి గట్టు బ్రహ్మోత్సవాల్లో

*హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :*

హుజూర్నగర్ పట్టణ పరిధిలోని ఫణిగిరి గట్టుపై వేంచేసి ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. బ్రహ్మో త్సవంలో భాగంగా భాగంగా శుక్రవారం నాలుగో రోజు పెరుమాళ్ల చక్రస్నాన ఘటం వైభవంగా నిర్వహించారు. ఆలయంలోని చక్ర పెరుమాళ్ళ ఉత్సవమూర్తులను పల్లకిలో వేంచేసి పట్టణంలోని వేణుగోపాల స్వామి దేవాలయానికి మేళతాళాలతో తీసుకొని వచ్చి ఆలయంలో గల అష్టదిక్పాలకులకు బలి ప్రసా దాన్ని అందించారు. గట్టు మీద ఉన్న ఆలయ కోనేరులో స్వామి వారు స్నాన మాచరిస్తున్న సమయంలో భక్తుల హర్షధ్వనాలు మార్మోగాయి. సీతారాముల కళ్యాణోత్సవం సందర్భంగా గట్టుమీద కళావేదికపై సప్తస్వర శ్రీనివాస భజన మండలి వారు పాడిన పాటలు ప్రేక్షకులను మంత్ర ముగ్ధుల్ని చేశాయి. ప్రధానంగా సీనియర్ కళాకారులు భద్రయ్య చారి, కంబాల శ్రీనివాస్, నాగేందర్, వెంకటరామయ్య, దామోదరా చార్యులు పాడిన కీర్తనలు, పద్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా రామా నిన్నే నమ్మితి రా..... గోవిందా గోవిందా లాంటి కీర్తనలు బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న వారిని విశేషంగా ఆకట్టుకున్నాయి. పట్టణ వికాస తరంగిణి మహిళలు శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం నిర్వహించారు. బ్రహ్మోత్సవాల



సందర్భంగా గట్టు పైన భక్తులకు వైద్య సేవలు అందించడానికి మండల వైద్య సిబ్బంది చేత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు అలాగే రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు దొంతగాని సత్యనా రాయణ బాల బాలికల తో ప్రదర్శించిన నృత్యంలు విశేషంగా ఆకట్టుకు న్నాయి. సాయంత్రం సదస్యం, నిత్య హోమం, పూర్ణా హుతి వంటి వైదిక క్రతువులను యాగ్నీకులు నిర్వహించి ధ్వజస్తంభానికి అలంకరించిన ధ్వజపటాన్ని అవరోహణ చేశా రు. తదనంతరం పరివార దేవ తలైన అష్టది క్పాలకులకు మోన బలి నిర్వహించినారు. ఈ కార్య క్రమంలో ఈ.ఓ గుజ్జుల కొండా రెడ్డి, యాగ్నీకులు వేదాంతం మోహన కృష్ణమాచార్యులు అర్చకులు మురళీ కృష్ణమాచా ర్యులు, స్థానాచార్యులు దేవాల య సిబ్బంది, మహిళలు, కళాకా రులు, దేవాలయ అభివృద్ధి సమి తి సభ్యులు పాల్గొన్నారు.

# గరిడేపల్లి లో ఎంపీటీసీ స్థానాలను పెంచాలి

*గరిడేపల్లి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :*

గరిడేపల్లి మండలంలో ఎంపీటీసీ స్థానాల సంఖ్య పెంచాలని బి.ఆర్.ఎస్ జిల్లా నాయకులు మాజీ పిఏసిఎస్ చైర్మన్ వీరం రెడ్డి శంబిరెడ్డి కోరారు. గరిడేపల్లి లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో 16 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయని, వీటిలో మండల కేంద్రమైన గరిడేపల్లి లో ఎంపీటీసీ 1, ఎంపీటీసీ 2 ఉన్నాయన్నారు. ఎంపీటీసీ 2 పరిధిలో గరిడేపల్లి, పరెడ్డి గూడెం, వెంకటరాంపురం, గార కుంట తండా గ్రామాలు ఉన్నాయని తెలిపారు. ఎంపీటీసీ 2 పరిధిలోని ఉన్న ఈ గ్రామాలన్నీ గ్రామపంచాయతీ కేంద్రాలుగా కొనసాగుతున్నాయనీ తెలిపారు. ఈ ఎంపీటీసీ 2 పరిధిలో నాలుగు గ్రామపంచాయతీలకి సంబంధించిన 4,880 ఓట్లు ఉన్నాయన్నారు. వీటిలో వెంకటరాంపురం, పరెడ్డిగూడెం, గారకుంట తండా గ్రామపంచాయతీలకు చెందిన 2,500 కు పైగా ఓట్లు ఉన్నాయని తెలిపారు. అంతేకాకుండా గరిడేపల్లి ఎంపీటీసీ 2 స్థానానికి ఈ మూడు గ్రామపంచాయతీలు కూడా సుమారు ఐదు నుంచి ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్నాయని, దీనిని దృష్టిలో పెట్టుకుని గరిడేపల్లి ఎంపీటీసీ 2 టు స్థానం పరిధిలో ఉన్న వెంకట్రాంపురం, పరెడ్డిగూడెం, గారకుంట తండా గ్రామాలని కలుపుతూ కొత్త ఎంపీటీసీ స్థానాన్ని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కొత్త ఎంపీటీసీ స్థానానికి అవసరమైన ఓట్ల సంఖ్య కూడా ఉన్నదని ఆయన గుర్తు చేశారు. ఈ విషయంపై మూడు గ్రామపంచాయతీల పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు గ్రామ పెద్దలు అఖిలపక్షంగా ఏర్పడి ఈ విషయంపై ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఇటీవల సంబంధిత ఎన్నికల అధికారికి, ఎంపీడీవో, తాసిల్దార్ కార్యాలయాల్లో అందచేసినట్లు ఆయన తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులు వచ్చే ఎన్నికల సమయానికి వెంకట్రాంపురం, పరెడ్డిగూడెం, గారకుంట తండా గ్రామపంచాయతీలను కలిపి కొత్త ఎంపీటీసీ స్థానంగా ఏర్పాటు చేసే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



# పంచాయతీ ఎన్నికలకు ముందస్తు చర్యలు

## డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి

*గరిడేపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :*

రానున్నది స్థానిక సంస్థల ఎన్నికల సమయమని స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహణ ప్రశాంతంగా జరిగేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని కోదాడ డి.ఎస్.పి మామిళ్ళ శ్రీధర్ రెడ్డి పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. గరిడేపల్లి పోలీస్ స్టేషన్ ను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంవత్సరం కాబట్టి త్వరలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగి అవకాశం ఉందని దీనికోసం ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు చేపట్టిందని ఆయన తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పంచాయతీ ఎన్నికలు, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలన్నీ ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన ముందస్తు చర్యలను చేపట్టాలని కోరారు. ఎన్నికల సందర్భంగా సమస్యాత్మక గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. గ్రామాల వారిగా పూర్తిస్థాయి సమాచారాన్ని సేకరించాలని తద్వారా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మొదట పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. పోలీస్ రికార్డులను కేసుల పురోగతలను ఆయన తనిఖీ చేశారు. కార్యక్రమంలో హుజూర్నగర్ సిఐ చరమంద రాజు, గరిడేపల్లి ఎస్సై చలి కంటి నరేష్ తో పాటు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. .3







# నిందితుల పై కఠిన చర్యలు తీసుకోవాలి

*రాజాపేట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*

..రాజపేట మండలం చల్లూరు గ్రామంలోని సహయోగ్ గోశాలలో నిర్వాహకులు గత కొన్ని సం వత్సరాలుగా గోశాలను నిర్వహిస్తు అక్రమాలకుపాల్పడుతున్నారని, ఇతర ఫౌండషన్స్ కి అడాప్షన్ పేరిట గోవులను రవాణా చేస్తు వ్యాపారం చేస్తున్నారని బజరంగ్ దళ్ జిల్లా కోకన్వీనర్ మార్క శ్రవణ్ ఆం రోపించారు. శుక్రవారం ఆయన విలే కరులతో మాట్లాడుతూ గోశాలలో సందర్శించుటకు వచ్చే గో ప్రేమికులను ఎవరిని గోశాలోకి అనుమతించడం లేదని, సేవ పేరుతో గోమాపియా పాల్పడుతున్నారన్నారు. అనుమానాలు గోశాల నిర్వాకులను గమనిం చడంతో బలపడుతున్నాయన్నారు. గోశాలలో వున్న గోవులను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని అక్రమ రవాణా చేస్తూ పరుమార్లు పట్టుబడినప్పటికీ వారి వ్యవహార శైలి మారడం లేదని ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా గోరక్షకులు, పోలీసులు పట్టుకున్న సుమారు 10వేలు గోవులను చల్లూరు గోశాలకు తరలించడం జరిగిందని కానీ నిర్వాహకులు గో ప్రేమికులను రైతులకు గోవులను వితరణ చేయడం లేదన్నారు. ఇష్టానుసారంగా వ్యవరిస్తున్నారని గో అక్రమాలకు పాల్పడుతున్నాడంతో చల్లూరు గోశాల పై సమగ్ర విచారణ జరిపి చట్టరిత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. లేని యెడల రాబోయే రోజుల్లో భారీ ఆందోళన కార్యక్రమం చేపడుతామని శ్రవణ్ హెచ్చరించారు.



# అక్రమంగా విక్రయిస్తున్న నాటు సారా పట్టివేత

*చింతలపాలెం ( ప్రభాత వార్త)*

ఫిబ్రవరి 14: అక్రమంగా విక్రయిస్తున్న నాటు సారాను పట్టుబడి చేసినట్లు శుక్రవారం ఎస్సై అంతిరెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం. మండలంలోని చింత్రియాల గ్రామంలో గూగులోతు విజయ అనే వ్యక్తి సారా విక్రయిస్తోంది అనే సమాచారం రావడంతో సిబ్బందితో ఆమె ఇంటికి వెళ్ళామన్నారు . పోలీస్ సిబ్బందిని చూసిన ఆమె ఇంటి వెనుక సారాయి దాచి పారిపోతుండగా ఆమెను పట్టుకున్నట్లు తెలిపారు.. ఆమె వద్ద దొరికిన రెండు లీటర్ల సారా ను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు తెలిపారు.. నాటు సారాయి విక్రయాలు, మద్యం విక్రయ రవాణా వంటివి జరిపి ఎవరైనా పట్టుబడితే చట్టరీత్యా చర్యలు తప్పవని, హెచ్చరించారు..



# చైర్మన్ల పదవీకాలం పెంపుపై హర్షం

*గరిడేపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*

:రాష్ట్రవ్యాప్తంగా సహకార సంఘాల చైర్మన్ల పదవీకాలం రాష్ట్ర ప్రభుత్వం పెంచేందుకు నిర్ణయం తీసుకోవడం పట్ల మండలంలోని రాయని గూడెం సహకార సంఘం చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. గరిడేపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చైర్మన్ ల పదవీకాలం పెంచేందుకు బీసీసీబీ చైర్మన్ కుమ్మరి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి తుమ్మల నాగేశ్వరరావు ల సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం పట్ల ఆయన కృతజ్ఞత లు తెలిపారు. ఈనెల 14 న సహకార సంఘం చైర్మన్ ల పదవీకాలం ముగుస్తుండటంతో రాష్ట్ర ప్రభుత్వం దీని దృష్టిలో పెట్టుకుని ఆరు నెలల పాటు పదవీకాలం పెంచడం హర్షనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో మరో ఆరు నెలల పాటు సహకార సంఘాల పరిధిలోని రైతులకు సేవలందించేందుకు అవకాశం లభించినట్లు అయిందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సహకార సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు, రైతుల అభివృద్ధికి తోడ్పాటు అందించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు.

# దేశ రక్షణ లో అమర జవాన్ల త్యాగం మరువలేనిది

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*

దేశ రక్షణలో అమరులైన సైనికుల త్యాగం మరువలేనిదని, వారి సేవలు వెలకట్టలేనివని సూర్యాపేట పట్టణ ఎస్ఐ వాసా ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుండి తెలంగాణ ఎక్స్ సెంట్రల్ ఆర్మ్ డ్ ఫోర్స్ పర్సనల్ వెల్ఫేర్ అసోసియేషన్, వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో పుల్వామా ఉగ్రవాదుల దాడిలో అమరులైన వీర జవాన్ల సంస్మరణార్థం కొవ్వొత్తులతో నిర్వహించిన శాంతి ర్యాలీని ఆయన ప్రారంభించారు. అనంతరం కల్నల్ సంతోష్ బాబు విగ్రహంకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ఫిబ్రవరి 14న జమ్ము కశ్మీర్‌లోని పుల్వామా ప్రాంతంలో సీఆర్పీఎఫ్ జవాన్లపై ఉగ్రవాదులు భీకర దాడికి తెగబడ్డారని అన్నారు. ఈ ఘటనలో 40 మంది జవానులు అమరులయ్యారని అన్నారు. వీరమరణం పొందిన అమర జవాన్ల సేవలను దేశ ప్రజలు ఎన్నటికీ మరవరని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీపీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్ఎల్ఎన్ నాయక్, వైస్ ప్రెసిడెంట్ జెపి యాదయ్య, జనరల్ సెక్రెటరీ పి. చంద్రయ్య, మాజీ సైనికులు సిహెచ్. జయరాజ్, షేక్ అబ్దుల్



ఖాదర్, ఏ. నాగయ్య, ఏఎస్ఐ వి. ముత్తయ్య, కె. వీరస్వామి, కె. జానయ్య, ఎమ్ఎల్ఎన్ రెడ్డి, ఇమ్మడి సోమయ్య, డి. నాగులు, వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు వెంపటి రవితేజ, యమా సంతోష్, పబ్బతి వేణుమాధవ్, బికుమల కృష్ణ, గుమ్మడవెల్లి శ్యామ్, మైలవరపు సతీష్, శ్రీరంగం రాము తదితరులు పాల్గొన్నారు. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులకు వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో బిస్కెట్లు, వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*

రానున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆశీర్వదించి గెలిపిస్తే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల గోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి త్రివేణి డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయ రంగంతో పాటు విద్యార్థి దశ నుండి ఉద్యమస్ఫూర్తి కలిగిన కార్యకర్తగా నాయకునిగా ఎదిగానని ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారానికి ముందుండి పోరాడుతానని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తిలో 32 సంవత్సరాల పాటు విధులు నిర్వహించి ఉపాధ్యాయుల సమస్యలను దగ్గర నుండి చూడడం జరిగిందన్నారు. తాను గెలిచిన వెంటనే ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న బిల్లులను క్లియర్ చేయిస్తానని ,ఈ కుబేర్ వ్యవస్థను రద్దుచేసి ట్రెజరీ డిపార్ట్మెంట్ ద్వారా బిల్లులు మంజూరు చేయడంతో పాటు పాత విధానాన్ని పునరుద్ధరిస్తారని హామీ ఇచ్చారు. అన్ని జిల్లాలలో 90శాతం ఖాళీగా ఉన్న డీఈవో, డి ఐ ఈ ఓ పోస్టులను ఉపాధ్యాయులకు ప్రమోషన్ల ద్వారా భర్తీ



చేపిస్తానని, మధ్యాహ్న భోజన పథకంలో జరిగే లోపాలను సరిదిద్దెల ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానని తెలిపారు. వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మొదటి ప్రాధాన్యత ఓటు తనకు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టీజేఎస్ జిల్లా సెక్రెటరీ నాగేశ్వరరావు, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరేష్ ,కళాశాల ప్రిన్సిపాల్ తన్నీరు ఉపేందర్ ,నరసయ్య, శ్రీనివాస్ రెడ్డి ,వెంకట్ రెడ్డి ,సంతోష్, రవళి, మల్సూర్ పాల్గొన్నారు.

# ప్రయోగాత్మక పాఠవాల మార్కుల జాబితాల పరిశీలన

*.నూతనకల్.. ఫిబ్రవరి 14 ప్రభాతవార్త..*

మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలతో పాటు మండల పరిధిలోని లింగంపల్లి, మిర్యాల, పెదనెమిల, ఎర్రపహాడ్ గ్రామాలలోని ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థుల ప్రయోగాత్మక పాఠవాల మార్కుల జాబితాలను,రికార్డులను అంతర్గత మార్కుల పరిశీలనాధికారి గోపగాని సోమయ్య బృందం శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబంధనల ప్రకారమే పదవ తరగతి అంతర్గత మార్కుల మూల్యాంకనం చేయాలని అన్నారు. ప్రతి విద్యార్థి ఆయా అంశాలలో చూపిన నైపుణ్యం ఆధారంగానే మార్కుల నమోదు ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరిశీలన బృందం అధికారులు



రామలింగారెడ్డి, శ్రీనివాస్, రామ్ కుమార్ రెడ్డి, బిక్షం, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్, బిక్కి రామన్న, మతిన్, సౌమ్య, నవ్య, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# వివేరా యాజమాన్యానికి కృతజ్ఞతలు

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*

భక్తుల కొంగుబంగారంగా నిలుస్తూ కోరిన కోరికలు తీరుస్తున్న గోముఖ పర్వతనివాసి గోపలాయిపల్లి శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణోత్సవాన్ని తిలకించడానికి విచ్చేసిన అశేష భక్త జన సందోహానికి అందరికీ స్థానిక వివేరా హోటల్ యజమాని సద్ది వెంకట్ రెడ్డి బ్రహ్మోత్సవాలకు తన వంతు సహకారంగా పులిహోర , మజ్జిగ, మంచినీరు అందించి తమ భక్తిని చాటుకున్నారు. ఇంతటి దానగుణాన్ని ప్రదర్శించి భక్తుల సౌకర్యార్థం సహకరించిన వివేరా హోటల్ యాజమాన్యానికి ఆలయ అనువంశిక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. స్వామి వారి కృపాకటాక్షాలు వారి కుటుంబానికి, వ్యాపారానికి అందాలని కోరుకున్నారు.



# స్వామి అమ్మవార్లకు హనుమంత సేవ కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*



భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న ప్రసిద్ధ హరిహర క్షేత్రం మండలంలోని గోపలాయిపల్లి లో స్వయంభువుగా కొలువై ఉన్న శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ఆలయంలో ఉదయం సాయంత్రం హోమములు, బలిహరణములు నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లకు హనుమంత సేవను నిర్వహించారు. హనుమంత వాహనంపై రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి అమ్మవార్లు వేంచేసి ఆలయ పురవీధుల్లో భక్తుల గోవింద నామస్మరణల మధ్య భక్తులకు దర్శనమిస్తూ ఊరేగారు. అనంతరం ఆలయంలోకి పున:ప్రవేశించి తమ కరుణాకటాక్ష వీక్షణాలతో భక్తులను అనుగ్రహించారు. కార్యక్రమాలలో ఆలయ అనువంశిక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరి దేవి దంపతులు, కార్యనిర్వహణాధికారి నాగిరెడ్డి ,అర్చకులు, సిబ్బంది వేణు, మత్స్యగిరి, పలు ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.




# పెద్దగట్టు జాతరకు బస్సు ప్రారంభం

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*



పెద్దగట్టు జాతర ఈనెల 16 నుండి 20 వరకు జరగనున్నందున శుక్రవారం బస్సును సూర్యాపేటలో డిపో మేనేజర్ డి సురేందర్ ప్రారంభించారు. పెద్దగట్టు జాతర సందర్భంగా సూర్యాపేట డిపో నుంచి బస్సు సౌకర్యాలను కల్పిస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సైదులు, గ్యారేజ్ ఇంచార్జ్ వీరాచారి, ఉద్యోగులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

*.. తుంగతుర్తి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో శుక్రవారం స్వ పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా ముస్తాబై చాలా చక్కగా విద్యా బోధన చేశారు ప్రధానోపాధ్యాయులు డి రఘుపతి మాట్లాడుతూ విద్యార్థులకు సుపరిపాలన దినోత్సవం జరుపుటవలన మంచి అనుభవం కలుగుతుందని భవిష్యత్తులో పిల్లలు గొప్ప స్థితిలో ఉండడానికి కారణం అవుతుందని తెలిపారు కలెక్టర్ గా రిశీచరణ్, డి ఈ ఓ గా ప్రణవి, ఎం ఈ ఓ గా సాత్విక, ప్రధానోపాధ్యాయులుగా షరీఫ్ పాత్రలు పోషించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిహెచ్ . కళమ్మ. పి గురువయ్య. సిహెచ్ శ్రీరాములు. ఎం సూర్య ప్రకాష్. సుధాకర్ లు పాల్గొన్నారు

# హెలికాప్టర్ సాయంతో ఏరియల్ సర్వే

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మున్సిపాలిటీ నక్ష ఫైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక కావడంతో శుక్రవారం మిర్యాలగూడ మున్సిపాలిటీలో ఆర్వీ కన్సల్టెన్సీ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం హెలికాప్టర్ సహాయంతో ఏరియల్ సర్వేను చేపట్టింది. ఈ సర్వేలో లైడార్, ఫోటో గ్రామెటీ సాంకేతిక ద్వారా మున్సిపాలిటీకి సంబంధించిన లక్ష్యాలను ఫోటోలు తీసుకున్నారు. ప్రధానంగా మున్సిపాలిటీకి బౌండ్రీలు అయినా నందిపాడు, వేంకటాద్రిపాలెం, హైదలాపురంతో పాటు పట్టణంలోని పలు ఖిఖిడీజీపీఎస్ పాయింట్లను ఏరియాల్ సర్వే ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ ఫరీదా, జిల్లా ఏడీ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్, టీపీవో సోమయ్య, టీపీఎస్ అంజయ్య. ఆర్వీ కన్సల్టెంట్ మల్లారెడ్డి, సర్వేయర్ హరీష్లు పర్యవేక్షించారు. మొదటి విడతలో శుక్రవారం, శనివారం మున్సిపాలిటీలో ఏరియల్ సర్వే చేసిన ఆనంతరం ఈ ఫోటోలన్నింటిని కోర్స్ స్టేషన్, రోవర్ల సహాయంతో వచ్చిన ఫీల్డ్ సర్వే కొలతలతో పోల్చుకోవడం జరుగుతుందన్నారు. నిర్దేశించిన స్థలాల హద్దులు, కొలతల మేరకు రేఖాంశాలు కోర్డినేటర్లతో రూపొందుకున్న సర్వే మ్యాప్ లను సర్వే ఆఫ్ ఇండియా రికార్డుల్లో నమోదు చేయనున్నారు.

# నకిలీ ధ్రువపత్రాలను సృష్టించిన వ్యక్తి

చౌటుప్పల్, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త)

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లి రెవిన్యూ పరిధిలో నకిలీ ధృవపత్రాలను సృష్టించి వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చిన రియల్ వ్యాపారి సుర్వి అంజయ్యగౌడ్‌ను శుక్రవారం చౌటుప్పల్ పోలీసులు అరెస్టు చేశారు. చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు హైదరాబాద్‌లోని నిందితుడు అంజయ్యగౌడ్ నివాసంలో అతడిని అదుపులోకి తీసుకుని అతడి వద్ద నుంచి నకిలీ నాలా కన్వర్షన్ జిరాక్స్ డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్‌రెడ్డి మీడియాకు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. చౌటుప్పల్ సమీప ప్రాంతాల్లో రియల్ వ్యాపారం చేస్తూ జీవనం సాగించే సుర్వి అంజయ్యగౌడ్ తంగడపల్లి రెవిన్యూలో హైదరాబాద్‌కు చెందిన బోరెం భిక్షంరెడ్డి, బోరెం వెంకటరాంరెడ్డిలకు సర్వే నెం. 288/ఎ3/2, 289/ఎ1/2 లో ఉన్న 15 ఎకరాల భూమి నుంచి రూ.5.14 ఎకరాల భూమిని కొనుగోలు చేశాడు. అందులో ముందుగా ఎకరం 14 గుంటల కు తేదీ 25.03.2019న సబ్ రిజిస్ట్రార్ చౌటుప్పల్ నుంచి డాక్యుమెంట్ నెం. 4555/2019 ప్రకారం జిపిఎగా, మిగతా 4 ఎకరాల భూమిని కూడా సేల్ డీడ్ చేసుకున్నాడు. అనంతరం పంచాయతీ పర్మిషన్‌తో నిందితుడు తనకున్న 5-14 గుంటల భూమిలో 150.80 గజాలతో 288 ప్లాట్లను అనధికారికంగా వెంచర్‌ను చేశాడు. చౌటుప్పల్ ఏరియా హెచ్ఎండిఏ పరిధిలో ఉన్నందున అనధికారిక వెంచర్‌లో కొన్ని ప్లాట్లు 2019 నుంచి అమ్ముతున్నాడు. అంతకు ముందు రిజిస్ట్రేషన్ చేసిన ప్లాట్లకు నాలా కన్వర్షన్ లేకుండానే ఎస్ఆర్ఓ చౌటుప్పల్ రిజిస్ట్రేషన్ చేశాడు. తర్వాత 2024 జులై మాసంలో కోర్టు తీర్పు ఆదేశాల మేరకు చౌటుప్పల్ సబ్ రిజిస్ట్రార్ సదరు వెంచర్‌లోని ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేయాలంటే నాలా కన్వర్షన్ తప్పనిసరి కావాలంటూ తేల్చి చెప్పేశాడు. నిందిదుతు నాలా కన్వర్షన్ దరఖాస్తు చేయాలంటే బోరెం భిక్షంరెడ్డి, వెంకటరాంరెడ్డిల ద్వారా దరఖాస్తు చేయాలి. కానీ వారికి నిందితుడు డబ్బులు ఇవ్వవలసి ఉండటంతో వాళ్ళు తనకు సహకరించరనే నేపంతో హైదరాబాద్‌లో ఉన్న దామెర గ్రామానికి చెందిన ఓ పత్రికేయుడు



ఐతగోని రాఘవేందర్‌గౌడ్‌ను సంప్రదించి అతని సహకారంతో గతంలో చౌటుప్పల్ ఆర్డీఓగా పనిచేసిన మహేందర్‌రెడ్డి సంతకాలను, స్టాంపును ఫోర్జరీ చేసి బోరెం భిక్షంరెడ్డి, వెంకటరాంరెడ్డిల పేర తేదీ 23.11.2019ను తేదీ 14.09.2024 నాడు తయారు చేసి ప్రొసిడింగ్ నంబర్ బి/95/2019 నకిలీ నాలా కన్వర్షన్ ధృవపత్రాన్ని సృష్టించారు. సదరు నకిలీ పత్రాన్ని తీసుకుని రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద డాక్యుమెంట్ రైటర్‌గా పనిచేస్తున్న సర్దా శేఖర్‌కు ఇచ్చి పి.నాగేష్-ప్రియాంక దంపతుల పేర డాక్యుమెంట్ తయారు చేయమని చెప్పాడు. అట్టి డాక్యుమెంట్‌ను సర్దా శేఖర్ తయారు చేసిన తర్వాత డాక్యుమెంట్‌ను, ఫోర్జరీ నాలా కన్వర్షన్ కాపీలను చౌటుప్పల్ సబ్ రిజిస్ట్రార్‌ను సంప్రదించి దంపతులకు రిజిస్ట్రేషన్ చేయించాడు. నిందితుడు అయిన సుర్వి అంజయ్యగౌడ్ నకిలీ నాలా కన్వర్షన్ పత్రాన్ని సృష్టించి అనేక ప్లాట్లను తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించాడని, తప్పుడు పత్రాలపై వచ్చిన ఫిర్యాదుపై చౌటుప్పల్ సిఐ ధర్యాప్తు నిర్వహించి నిందితుడు నకిలీ పత్రాలు సృష్టించినట్లు నిర్ధారించారు. ఈ మేరకు అరెస్టు చేసి అంజయ్యగౌడ్‌ను న్యాయ విచారణ నిమిత్తం రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు.




# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త):



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కోర్టు ముందు న్యాయవాదుల నిరసనలు

చౌటుప్పల్, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త)



రంగారెడ్డి జిల్లా కోర్టులో న్యాయమూర్తిపై దాడికి నిరసనగా శుక్రవారం చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. దాడికి పాల్పడిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, తాడూరి పరమేష్, రాపోలు వేణు, పడమటి మహిపాల్‌రెడ్డి, ముత్యాల సత్తిరెడ్డి, ఎలమోని శ్రీనివాస్, బాల్యం వెంకటాచలపతి, జెల్లా రమేష్, అల్లి స్వాతి, జక్కర్తి శేఖర్, భిక్షపతి, మోహన్, పరమేష్, జంగయ్య, ఎండి.ఖయ్యూం, శ్రీశైలం, సత్యనారాయణ, రాఘవేందర్ తదితరులున్నారు.

# యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా



# ప్రమాణ స్వీకారం చేసిన మౌనిక రమేష్‌గౌడ్

చౌటుప్పల్, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త)

హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం శుక్రవారం అట్టహాసంగా నిర్వహించారు. సిఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో ప్రమాణ స్వీకారం నిర్వహించగా చౌటుప్పల్ పట్టణానికి చెందిన పెద్దగోని మౌనిక రమేష్‌గౌడ్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి యువజన కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని కోరినట్లు మౌనిక రమేష్‌గౌడ్ తెలిపారు.

# విద్యార్థులకు న్యూ స్టార్ యూత్ మెటీరియల్స్ పంపిణీ

సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త)



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2002-03 విద్యా సం .రానికి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు న్యూ స్టార్ యూత్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు దంటిక కుమార్ సహకారంతో సమకూర్చిన మెటీరియల్స్‌ను శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు బొమ్మని రఘు, సభ్యులు సికిలమెట్ల ప్రభాకర్, ఎండి.అస్రారుద్దీన్, అందె నరేష్ యాదవ్, ఏలె సతీష్, బండి శ్రీను, ఉపాధ్యాయులు తదితరులున్నారు

# పుల్వామా వీర జవాన్లకు ఘన నివాళులు

నేరేడుచర్లఫిబ్రవరి 14:



కాశ్మీర్ లోని పుల్వామాలో జరిపిన ఉగ్రవాదుల దాడిలో మరణించిన అమర వీర జవాన్లకు శుక్రవారం రాత్రి మాతరం యూత్ ఆధ్వర్యంలో నేరేడుచర్లలో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక చౌరస్తా వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించి వీర జవన్లకు అశ్రు నివాళులర్పించారు. అనంతరం పట్టణ పురవీధుల్లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుంకర క్రాంతికుమార్, జింకల బాస్కర్, కొణతం లచ్చిరెడ్డి, చింతగుంట శ్రీనివాస్, సరికొప్పల నాగేశ్వరరావు, యడవల్లి సత్యనారాయణ రెడ్డి, కొణతంనాగిరెడ్డి, తాళ్ల నరేందర్ రెడ్డి. ఉరిమల రామ్మూర్తి, అంబటి నాగయ్య, నాగరాజు, లక్ష్మీనారాయణ, కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలి

.ధర్మపురి ప్రభాతవార్త.



త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ధర్మపురి మండల కేంద్రంలోని బ్రాహ్మణ సంఘ భవనంలో శుక్రవారం ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి తో కలిసి పట్టభద్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలోనే 56 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు లభించాయని, ప్రభుత్వ ఉద్యోగులకు సైతం నెల మొదటి తారీకు నాడే వేతనాలు చెల్లించడం జరుగుతుందని, గత ప్రభుత్వంలో ఉద్యోగులు నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి తన ఆల్ఫోర్స్ విద్యాసంస్థల ద్వారా వేలాదిమందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని, విద్యార్థుల పట్ల , నిరుద్యోగుల పట్ల ఆయనకు మంచి అవగాహన ఉందని అలాంటి విద్యావేత్తకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేయాలని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తే, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విశ్వాసంతో ముందుకు వెళ్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, శైలేందర్ రెడ్డి, నిశాంత్ రెడ్డి, సుభాష్, వెల్గటూర్ ఏ ఎం సి చైర్మన్ గోపిక, చిలుముల లక్ష్మణ్, రాకేష్, అజయ్, అప్పం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## రజకులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

భువనగిరి రూరల్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

:తెలంగాణ రజక వృత్తిదారులకు ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలోని దుంపల మల్లారెడ్డి ట్రస్టు భవనంలో శుక్రవారం అవనగంటి స్వామి అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పైళ్ల ఆశయ్య మాట్లాడుతూ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు రజక సంఘానికి ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని అన్నారు.ఉపాధి కల్పన వృత్తి ఆధునీకరణకు నిధులు కేటాయిస్తామని పది జిల్లాల కు 10 కోట్లతో మోడ్రన్ ధోబి ఘాట్లు, వృత్తిదారులకు ఫెడరేషన్ ఏర్పాటు చేసి.10 లక్షల రుణాలు అందిస్తామని, పెన్షన్, రక్షణ చట్టం, రజకపాలకవర్గం తదితర హామీలను నెరవేర్చి వృత్తిదారులని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వృత్తిదారుల సమన్వయ కమిటీ కన్వీనర్ బోలగాని జయరాములు మాట్లాడుతూ వివిధ వృత్తులకు ప్రభుత్వ హామీలను



అమలు పరచాలని స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్లు 42 శాతాన్ని వెంటనే అమలు చేసి, ఏబిసిడి వర్గీకరణ చేసి ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేబోయినా వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు అవనగంటి స్వామి, రాష్ట్ర కమిటీ సభ్యులు వడ్డేమాన్ బాలరాజ్, జిల్లా కమిటీ సభ్యులు రాచకొండ శ్రీనివాస్, ఎలిమినేటి నగేష్ ,వడ్లకొండ రమేష్, నమిలే కరుణాకర్, పొన్న ఉప్పలయ్య, బొడిగె నరసింహా, ఐతరాజు రాములు, పొడాల బిక్షపతి భువనగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవ కమిటీ

. నూతనకల్.. ఫిబ్రవరి 14 ప్రభాతవార్త..



శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి ఉత్సవాల కమిటీని శుక్రవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఎన్నుకున్నారు.కాగా మండల పరిధిలోని బక్క హేమ్లాతండ గ్రామానికి చెందిన గుగులోతు కృష్ణ నాయక్ ఉత్సవ కమిటీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్యదైవమైన శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షణీయమన్నారు.తుంగతుర్తి మండల కేంద్రంలో జరిగే జయంతి ఉత్సవాలకు నియోజకవర్గంలోని గిరిజనులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.తన నియామకానికి సహకరించిన తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్, ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన కృష్ణ నాయక్ కు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,గిరిజన నేతలు అభినందనలు తెలిపారు.

## పాఠశాలలో సందర్శించిన డీఈవో

ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను,మండల విద్యాధికారి కార్యాలయంను యాదాద్రి భువనగిరి జిల్లా డీఈవో ఆఫీసర్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్ ప్రశాంత్ రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు మంచి విద్యా బోధనను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారంగా అందించే మధ్యాహ్నం భోజనంను పరిశీలించారు.నాణ్యమైన బియ్యం,కూరగాయలతో వంట చేయాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని వంట ఏజెన్సీ నిర్వాహకులకు,ప్రధానోపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్నం భోధన ఏజెన్సీ వారికి డిసెంబర్ 2024 వరకు బిల్లులు చెల్లించడం జరిగిందని, అలాగే త్వరలోనే మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు మధ్యాహ్న భోజన నూతన వంట పాత్రలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆయన వెంట పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షులుగా ఊట్కూరు అశోక్ గౌడ్

రాజాపేట, ఫిబ్రవరి 14 ప్రభాతవా

మొట్టమొదటిసారిగా రాజపేట మండలానికి జిల్లా పార్టీ పగ్గాల బాధ్యతలు బిజెపి నుండి దక్కాయి. బిజెపి సంఘటన పర్వ 2024 ఎన్నికల నియమాల ఆధారంగా ఎన్నికల అధికారి ఎండల లక్ష్మీనారాయణ బిజెపి జిల్లా అధ్యక్షులుగా రాజపేట మండల కేంద్రానికి చెందిన ఊట్కూరు అశోక్ గౌడ్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఏ పార్టీ నుండి జిల్లా పార్టీ బాధ్యతలు రాజపేట మండలానికి దక్కలేదు. ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించి కృషిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు చెప్పారు. పార్టీ పదవికి మరింత వన్నె తెచ్చే విధంగా కార్యకర్తలకు ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. పార్టీ కోసం కార్యకర్తల కోసం నిరంతరం అందుబాటులో ఉండే ఊట్కూరు అశోక్ గౌడు మార్గదర్శకుడని బిజెపి శ్రేణులు సంతోషం వ్యక్తం చేశారు. ఉట్కూర్ అశోక్ గౌడ్ నియామకంతో రాజపేట మండల బిజెపి శ్రేణుల్లో అభిమానుల్లో ఎనలేని ఆనందం చోటుచేసుకుంది. అన్ని పార్టీల నాయకులు సైతం అశోక్ గౌడ్ ను అభినందించారు

## సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాల కమిటీ ఎన్నిక

తుంగతుర్తి. ఫిబ్రవరి 14. ప్రభాతవాం



తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఈనెల 19న జరిగే గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాల కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. ఈ మేరకు అధ్యక్షులుగా ఆంగోత్ సోమ్లా నాయక్, ఉపాధ్యక్షులుగా కాలు నాయక్, గుగులోతు రాజారాం నాయక్, ప్రధాన కార్యదర్శిగా గుగులోత్ కృష్ణ నాయక్, బానోత్ శ్రీను నాయక్, కోశాధికారిగా లాకావత్ నరసింహ నాయక్, గౌరవ అధ్యక్షులుగా ధారావత్ జమ్మిలాల్, లాకవత్ వెంకన్న, గుగులోతు కాల్ రామ్, గుగులోతు ఈరోజీ, శ్రీనులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సోమ్లా నాయక్ మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్ లో నిర్వహించే సేవాలాల్ జయంతి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సామేలు హాజరవుతారని, అన్ని మండలాల గిరిజన సోదరులంతా కలిసికట్టుగా హాజరై ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.

## బేగంపేట శివార్లలో మూడు వ్యవసాయ బావుల వద్ద కరెంటు మోటార్ల వైరు చోరీ

. రాజాపేట, ఫిబ్రవరి 14 ప్రభాతవా

రాజాపేట మండలం బేగంపేట గ్రామ రైతులకు చెందిన మూడు వ్యవసాయ బావుల వద్ద కరెంటు మోటార్ వైరు చోరీ అయినట్లు రైతులు తెలిపారు. శుక్రవారం వివరాలు చెప్పారు. మంత్రాల సుమన్, జెల్ల భాస్కర్, నీల ఉప్పలయ్య లకు చెందిన వ్యవసాయం బావుల వద్ద సుమారు ఒక్కొక్కరి మోటారుకు చెందిన 100 మీటర్ల వైరు చోరీకి గురైనట్లు చెప్పారు. దీంతో రైతులు భయాందోళనకు గురవుతున్నట్లు చెప్పారు. రాజపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## మృతుని కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఆర్థిక సహాయం

ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

మండలంలోని కొరటికల్ గ్రామంలో వాకిటి సత్తిరెడ్డి నర్సిరెడ్డి తల్లి సుభద్రమ్మ అనారోగ్యం బాధపడుతూ శనివారం మృతి చెందింది. మృతి చెందిన విషయం తెలుసుకున్న బిఆరెస్ నాయకులు,బిఆరెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నరుకుడు బిందెల సైదులు వారి కుటుంబాని పరామర్శించి ప్రగడ సానుభూతి తెలియజేస్తూ గ్రామ శాఖ ఆధ్వర్యంలో రూ.5000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సోలిపురం రాంరెడ్డి,సీనియర్ నాయకులు ఎరుకల రాములు గౌడ్, మాజీ వార్డు సభ్యులు చుంచు చంద్రయ్య,పన్నాల ఎల్లారెడ్డి,బెజ్జరబోయిన లక్ష్మణ్,నల్ల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్

నూతనకల్.. ఫిబ్రవరి 14 ప్రభాత వార్త..



మండల పరిధిలోని యడవెల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ ఉపాధ్యక్షులు బయ్య మధు పిల్లల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి తుంగతుర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ శుక్రవారం హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. అనంతరం చిల్పకుంట్ల గ్రామానికి చెందిన రేసు వెంకటేశ్వర్లు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో వారిని పరామర్శించారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో, నాయకులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్, అధికార ప్రతినిధి బత్తుల విద్యాసాగర్,మాజీ వైస్ ఎంపీపీ జక్కి పరమేష్,తుంగతుర్తి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురేందర్ నాయక్, మాజీ జడ్పిటిసి నర్సింగ్ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాజుల తిరుమలరావు,మాజీ ఎంపీటీసీ లు గాడిదల రజిత లింగరాజు, ఏర్పుల నరేష్,బత్తుల విజయ్,యూత్ నాయకులు కనకటి మహేష్, ఉప్పుల వీరు యాదవ్,వీరమల్ల యాదగిరి, మాజీ సర్పంచ్ కొచ్చర్ల బాబు,శీలం మహేష్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజత

తుర్కపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార

తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఇరిగేదిండ్ల సుధాకర్ మరణించడంతో ఆయన కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు ఆరుట్ల ఉదయ్ రెడ్డి 2000 రూపాయలు, 25 కిలోల బియ్యం, కర్రె కరుణాకర్ గౌడ్ 2000 రూపాయలు, గుంటి మహేష్ 2000 రూపాయలు, నారా నాగరాజు గౌడ్, వెయ్యి రూపాయలు ,వేముల దశరథ రెంట్ హౌస్ వస్తువులతో ఆర్థిక సహాయాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు రావుల శ్రీనివాస్, కర్రే ఉపేందర్ గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నార

## సుప్రజ హాస్పిటల్ ఆధ్వర్యంలో రాజాపేట లో ఉచిత మెగా వైద్య శిబిరం

రాజపేట, ఫిబ్రవరి 14

రాజపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద శనివారం హైదరాబాద్ నాగోల్ చౌరస్తా వద్ద గల సుప్రజా హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ విజయ్ కుమార్ శిగ ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక వైద్య నిపుణులు, ఉచిత పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ చేపడుతున్నట్లు ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వ్యవసాయ కార్మిక పోరాట నాయకుడు బత్తిని రాములు

హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :

హుజూర్ నగర్ నియోజకవర్గం లో వ్యవ సాయ కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసిన నాయకుడు కామ్రేడ్ బత్తిని రాములు అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగరపు పాండు అన్నారు శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో రాములు 24వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీ నాయకులతో కలిసి పూలమా లలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. రాములు కమ్యూనిస్టు మార్క్సిస్టు నాయకుడిగా వ్యవసాయ కార్మికుల కూలీరేట్లు పెంపు కొరకు, పేదరిక నిర్మూలన కోసం నిరంతరం పోరాడిన గొప్ప నాయకుడు అన్నారు. పార్టీ డివిజన్ కార్యదర్శిగా ఈ ప్రాంతంలో సిపిఎం పార్టీ ని ముందుకు నడిపించిన నాయ కుడు అన్నారు. రాములు ఆశయ సాధనకు ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్ర మంలో జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం,వట్టెపు సైదులు మండల కార్యదర్శి పోసన బోయిన హుస్సేన్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోయిల్ల నవీన్, నాయకులు పాశం వెంకట నారాయణ,తురక వీరయ్య తుమ్మ కొమ్మ యోనా చిన్న వీరమల్లు, జక్కుల వెంకటే శ్వర్లు,రేపాకుల వీరస్వామి ఇందిరాల నరసయ్య, ఎలక సోమయ్య గౌడ్,గణపవరపు శ్రీను, శీలం వెంకన్న, ఇంటి తిరుపయ్య, ఉప్పతల గోవిందు, పంగ వెంకటి, ముశిని పంబయ్య, మదూరి నరసింహాచారి, బత్తిని అక్కమ్మ, దాసరి సుభద్ర,బత్తిని విజయ్,బత్తిని శ్రీనివాస్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.



# గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక వైద్య సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*






:యాదాద్రి భువనగిరి జిల్లా డీ.ఎంహెచ్ ఓ డా. మనోహర్ అధ్యక్షతన జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లాలోని మహిళా ఆరోగ్య కార్యకర్తలకు సమీకృత అధిక ప్రమాదకర సమస్యలను గుర్తించుట, నిర్వహణ శిక్షణ కార్యక్రమమును ఆర్మన్ స్వచంద సంస్థ ఆధ్వర్యంలో ఒక రోజు శిక్షణ కార్యక్రమము నిర్వహించారు. ఈ శిక్షణా సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్ హనుమంతు రావు మాట్లాడుతూ గర్బిని స్త్రీలకి వచ్చే సమస్యలను ముందుగానే గుర్తించి ప్రత్యేక వైద్య నిపుణులతో పరిక్షలు నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రిలో సాదారణ ప్రసవలు జరిగేల చూడాలని, అరోగ్య సిబ్బంది అందరు క్షేత్ర స్థాయి లో ప్రతి గర్బిని స్త్రీని సందర్శించి పోషక ఆహారం , రెగ్యులర్ చేకుప్స్ , వ్యాయామాలపై అవగాహనా కల్పిస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలో సాదారణ ప్రసవాలు జరిగేల ప్రోత్సహించాలని సుచించడమైనది. ఆరోగ్య శాఖాధికారి డాక్టర్. మనోహర్ మాట్లాడుతూ అధిక ప్రమాద గర్భ దారలణును మొదటి నుండి చివరి వరకు సమగ్ర మార్గదర్శకాలు లేక పోవడం అదిక ప్రమాదాల పరిస్తితి, నిర్వహణలలో అరోగ్య కార్యకర్తలకు పాత్ర తెలియకపోవడం ఫలితంగా చాలా మంది మహిళలు నవజాత శిశువులు, పిల్లలకు అదిక మరణాలు, అనారోగ్యలకు దారి తీస్తుంది ప్రసవానంతర అరోగ్య సంరక్షన అవసరంఉందని ఈ సంరక్షన ప్రదాతలకు నైపుణ్యం లోటును తగ్గ్నిచడానికి, మెరుగు పరచడానికి ఈ శిక్షణ మంచి అవక్నాశ అని, దీని ద్వార అరోగ్య కార్యకర్తలకు ఆత్మ విశ్వాసం, ధైర్యం పెరుగుతుందని అన్నారు. ఇంటిగ్రేటెడ్ హైరిస్క్ ప్రేగ్ననిస్సి ట్రాకింగ్ అండ్ మేనేజేమేంట్ ప్రోగ్రాం వేగవంతమైన పురోగతిని సాదించాలని సూచించారు . డా. యశోద, మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారిని ఈ శిక్షణ యొక్క ముఖ్య ఉద్దేశ్యం, జిల్లాలో గర్భిణీ స్త్రీలకి మెరుగైన సేవలు, సురక్షిత ప్రశావాలు, మాతృ మరణాలు లేకుండా చేయడం, హై రిస్క్ గర్భధారణ, గుండె సంబంధిత వ్యాధులు, శ్వాస సమస్యలు, క్షయ వ్యాధి, పిల్లల పుట్టుక, సంబంధిత సమస్యలు, జ్వరం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఆర్మన్ స్వచంద సంస్థ హైదరాబాద్ సిబ్బంది డాక్టర్. రోహిణి గారు స్త్రీ వైద్య నిపుణులు, డాక్టర్. శివకుమార్ శిక్షణ కు సంబందించిన కోర్సు మెటీరియల్ ని సరఫరా చేసి గ్రామస్తాయి లో వారి యొక్క విధుల గురించి శిక్షణ ద్వారా తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ఓ డాక్టర్. శిల్పిని , హెల్త్ ఎడ్యుకేటర్లు , జిల్లాలోని మహిళా ఆరోగ్య కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# పెద్దగట్టు జాతరకు అంతా సిద్ధం

## ప్రత్యేక సదుపాయాల ఏర్పాటు

## అధికారులుసమన్వయంతో పనిచేయాలి

## అంగరంగ వైభవంగా జాతరను నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*





తెలంగాణ లో రెండవ అతి పెద్ద జాతరగా ప్రసిద్ధిగాంచిన దురాజ్ పల్లి పెద్దగట్టు లింగామంతుల స్వామి జాతర ఫిబ్రవరి 16 నుండి 20 వరకు నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్టు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ తెలిపారు. శుక్రవారం పెద్దగట్టుపై జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబుతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెజస్ మాట్లాడుతూ గతంలో కంటే భక్తులు అధికంగా జాతరకు వచ్చే అవకాశం ఉన్నందున అందుకనుగుణంగా ఏర్పాట్లను చేశామన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు నిర్వహించేందుకు రెండువేల మంది సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు . అలాగే ప్రత్యేకంగా వందమందితో షీ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు . జాతర పరిసర ప్రాంతాలలో మొత్తం 60 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా వివరించారు . దేవాదాయశాఖ ద్వారా శానిటేషన్ సిబ్బంది ని నియమించడం జరిగిందని షిఫ్టుకు 30 మంది చొప్పున మూడు షిఫ్టుల్లో 90 మంది పారిశుధ్య సిబ్బంది ఐదు రోజులపాటు పనిచేస్తారని తెలిపారు . మరో 37 మంది అధికారులు పర్యవేక్షిస్తారు అన్నారు . జాతరలో ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా 110 మంది విద్యుత్ అధికారులు, సిబ్బందితో 9 లొకేషన్ ను ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. మిషన్ భగీరథ ప్రధాన పైప్ ద్వారా భక్తులకు త్రాగు నీరు అందింస్తామని, ఇందులో భాగంగా గుట్ట కింది భాగంలో 20వేల లీటర్ల,గుట్టపై ప్రత్యేక ట్యాంకు ఏర్పాటు చేసి నీటిని అందిస్తామన్నారు. భక్తుల సౌకర్యార్థం గుట్ట పరిసర ప్రాంతాలలో 25 చోట్ల నల్లాలను, 12 చోట్ల టబ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో 8 చోట్ల ప్రధమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో 24 మంది డాక్టర్లతో పాటు 190 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తారని, మూడు అంబులెన్సును అందుబాటులో ఉంచామని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర రవాణా శాఖ ఆధ్వర్యంలో 60 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని, 200 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తారని తెలిపారు. గుట్ట వద్ద మూడు అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచామని తెలిపారు. ఐదు రోజులపాటు ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు. గుట్ట పరిసర ప్రాంతాల్లో ఫుడ్ కమిటీలు పర్యవేక్షిస్తాయని కలుషిత ఆహార పదార్థాల నియంత్రించేందుకు కృషి చేస్తామన్నారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉండకుండా నిరంతరం పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. సిబ్బందికి కేటాయించిన షిఫ్ట్ ల ప్రకారం విధులకు హాజరు కావాలని 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉండాలని తెలిపారు. జాతరలో విధులు నిర్వహిస్తున్న అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చేయాలని సూచించారు. జాతరలో ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే సూర్యాపేట ఆర్డిఓ, జాతర నోడల్ అధికారి వేణుమాధవ్ కు సమాచారం అందించాలని తెలిపారు. సమావేశ అనంతరం అధికారులతో కలిసి జాతర ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు .ఈ కార్యక్రమంలో పెద్దగట్టు చైర్మన్ పోలబోయిన నరసయ్య యాదవ్, సిపిఓ ఎల్ కిషన్, జిల్లా వైద్యాధికారి కోటాచలం, సూర్యాపేట డిఎస్పి రవి, సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తాసిల్దార్లు శ్యాంసుందర్ రెడ్డి, కృష్ణయ్య, దేవాలయ ఈవో కుశలవయ్య, ఇంట్రా ఈఈ శ్రీనివాసరావు, గ్రిడ్ఈ ఈ కర్ణాకర్ రెడ్డి, విద్యుత్ శాఖ అధికారి పాలరాజ్,ఎడిఈ రాములు నాయక్, జిల్లా అగ్నిమాపక అధికారి యజ్ఞ నారాయణ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జవాన్లకు నివాళులర్పిస్తున్న యువకులు అమరులైన జవాన్లకు ఘనంగా నివాళి

*గరిడేపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :*



మండలంలోని కల్మలచెరువు గ్రామంలో శుక్రవారం రాత్రి పుల్వామా పట్టణంలో జరిగిన సంఘటనలో అమరులైన జవాన్లకు ఘనంగా నివాళులు అర్పించారు. ఫిబ్రవరి 14 2019 వ సంవత్సరంలో జమ్మూ కాశ్మీర్లోని పుల్వామా పట్టణంలో టెర్రరిస్టులు చేసిన బాంబు దాడిలో 40 మంది సిఆర్పిఎఫ్ సైనికులు మృతి చెందారు. ఈ సంఘటనలో అమరులైన జవాన్లకు కల్మలచెరువు గ్రామంలో స్థానిక ప్రజలు యువకులు కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసి అమరులైన జవాన్లను స్మరించుకుంటూ వారి త్యాగాలను వారి సేవలను ఆదర్శంగా నేటి యువత తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో..వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణ అభివృద్ధిలో తాను సైతం అంటూ పట్టణంలోని 25వ వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూవారి సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ వార్డు ఇంచార్జి గోదాల జానకిరామ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వార్డు పరిధిలో గలకృష్ణా జలాల పైపులైను లీక్ అయి కృష్ణకాలనీ ప్రధాన రహదారిపై నీరు వృదాగా పోవడంతో పాటు, అవి అక్కడ గుంతల్లో నిల్వ ఉండడంతో మురుగువాసనతో కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారని కాలనీ ప్రజల ద్వారా తెలుసుకొని మున్సిపల్ అధికారులకు తెలియజేశారు. వారు వెంటనే స్పందించిపైపులైన్ లీకేజిని అరికట్టి సమస్యను పరిష్కరించారన్నారు. స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) సహకారంతో వార్డు సమస్యలను పరిష్కరిస్తున్నజానకీరామ్‌రెడ్డిని పలువురు కాలనీవాసులు అభినందించారు. రాజకీయాలతో సంబంధం లేకుండా వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కొరకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.